# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 23.01.2025 | 24 క్యారెట్లు 89,447.00 | కిలో వెండి 98,785.00 | 32 ℃ | సంపుటి:3 | సంచిక:92

www.vishalabharati.com




## మహారాష్ట్రలో ఘోరం
# నెత్తురోడిన రైలు పట్టాలు
### రైలు ఢీకొని 8 మంది దుర్మరణం

- 40 మందికి పైగా తీవ్ర గాయాలు
- జల్‌గావ్ జిల్లా పరండా రైల్వే స్టేషన్ సమీపంలో ఘటన
- పుష్పక్ రైలులో మంటలు చెలరేగాయని కేకలు
- చైను లాగి ట్రైన్‌లో నుంచి దూకిన జనం
- పక్క ట్రాక్‌పై వస్తున్న రైలు ఢీకొని మృతి

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

మహారాష్ట్రలో మరో రైలు దుర్ఘటన జరిగింది. జల్‌గావ్ జిల్లాలోని పరండా రైల్వే స్టేషన్ సమీపంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లక్నో నుంచి మహారాష్ట్రలోని ముంబైకి ప్రయాణిస్తున్న పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగాయని ప్రయాణికులు కేకలు పెట్టారు. దీంతో కొందరు ప్రయాణికులకు భయంతో పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు చైన్ లాగారు. రైలు ఆగకముందే ప్రయాణిస్తుండగానే.. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి ప్రయాణికులు కిందికి దూకారు. ఈ క్రమంలోనే పక్కనే ఉన్న పట్టాలపై పడిపోయారు. ఆ సమయంలోనే అటు వైపు నుంచి కర్ణాటక ఎక్స్‌ప్రెస్ రైలు అతి వేగంగా దూసుకురాగా.. దాని కింద పడి పలువురు ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు.అయితే పుష్పక్

..మిగతా 2 లో

# ఒక్కరోజు @ 56,300 కోట్లు
### దావోస్‌లో తెలంగాణ రికార్డు

- రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులు
- రూ.45,000 కోట్ల పెట్టుబడులకు సన్‌పెట్రో కెమికల్స్ ఒప్పందం
- పంప్డ్ స్టోరేజ్, సోలార్ పవర్ ప్రాజెక్టుల స్థాపన
- రూ.10వేల కోట్లతో ఏఐ డేటా సెంటర్‌క్లస్టర్
- ఏర్పాటు చేయనున్న కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్
- రూ.800 కోట్లతో జేఎస్‌డబ్ల్యూ యూనిట్
- హైటెక్ సిటీలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్
- యువతకు దాదాపు 16వేల ఉద్యోగాల కల్పన



దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికపై తెలంగాణ కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఎన్నడూ లేనంతగా.. ఒకేరోజు రూ.56,300 కోట్ల పెట్టుబడులకు సంబంధించి దిగ్గజ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. వాటిలో ముఖ్యమైనది.. ఇంధన రంగంలో దేశంలోనే పేరొందిన సన్ పెట్రో కెమికల్స్ సంస్థ రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ జలవిద్యుత్తు, సౌర విద్యుత్తు ప్రాజెక్టుల ఏర్పాటుకు రూ.45,500 కోట్ల ఒప్పందం చేసుకుంది.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీతో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు బుధవారం సమావేశమయ్యారు. అనంతరం కంపెనీ కొత్త పెట్టుబడులు ప్రకటించింది. సీఎం రేవంత్ సమక్షంలో దావోస్ సదస్సులో రాష్ట్రప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పుతామని కంపెనీ

..మిగతా 2 లో



## ఒక్కో కిడ్నీ
# రూ.50 లక్షలు..
### హైదరాబాద్‌లో బయటపడ్డ కిడ్నీ రాకెట్..

- పేదలు, అవసరాల్లో ఉన్న వారే టార్గెట్
- కిడ్నీ రాకెట్ వ్యవహారంపై సర్కారు సీరియస్
- నిజానిజాలు తెలుసుకునేందుకు కమిటీ నియామకం
- బాధితులను పరామర్శించిన కమిటీ సభ్యులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ నగరంలో భారీ కిడ్నీ రాకెట్ బయటపడింది. కిడ్నీలను ఇడ్లీల మాదిరిగా అమ్మేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. పైకి హాస్పిటల్ రన్ చేస్తున్నట్లు కవరింగ్ ఇస్తూ.. లోపల మాత్రం చీకటి దందా కొనసాగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఎటువంటి పర్మిషన్లు లేకుండా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయటమే కాకుండా.. ఒక్కో కిడ్నీని రూ.50 లక్షలకు పైగానే అమ్ముతున్నట్లు తేలింది. ఈ మేరకు హాస్పిటల్ సిబ్బందిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతో

..మిగతా 2 లో



# గాంధీ భవన్‌లో ఫైటింగ్

- రెచ్చిపోయిన యూత్ కాంగ్రెస్ నేతలు
- పదవుల కోసం రెండు వర్గాలుగా చీలి తన్నులాట
- ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ గాంధీ భవన్‌లో బుధవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గాంధీ భవన్ వేదికగా జరిగిన యూత్ కాంగ్రెస్ సమావేశం రసాభాసగా మారింది. యూత్ కాంగ్రెస్ నేతలు రెండు వర్గాలుగా చీలిపోయి ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఇరు పక్షాల నేతలు

..మిగతా 2 లో

## భార్యను చంపి ముక్కలు చేసి..
# కుక్కర్‌లో ఉడికించిన భర్త
### ఉడికిన ముక్కలను ఎండబెట్టి పౌడర్‌గా తయారీ

- ఆ పొడిని చెరువులో కలిపివేత
- హైదరాబాద్ మీర్‌పేట్‌లో మాజీ జవాన్ ఘోరం
- తనతో గొడవపడి వెళ్లిపోయిందని భార్య తల్లిదండ్రులకు ఫోన్
- వారితో కలిసి పోలీసులకు ఫిర్యాదు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రంగారెడ్డి జిల్లా మీర్‌పేటలో దారుణం చోటు చేసుకుంది. భార్యను చంపి మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా చేసి కుక్కర్‌లో ఉడికించిన ఘటన జిల్లెలగూడ న్యూ వెంకటరమణ కాలనీలో జరిగింది. ఈనెల 16న తన భార్య వెంకటమాధవి కనిపించడం లేదంటూ ఆమె తల్లి సుబ్బమ్మతో కలిసి భర్త గురుమూర్తి మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి పోలీసులు

..మిగతా 2 లో

# త్వరలో పంచాయతీ ఎన్నికలు

- బీసీ రిజర్వేషన్లపై కమిషన్ నివేదిక సిద్ధం
- సీఎం రాష్ట్రానికొచ్చాక ఆమోదం
- మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు వీలైనంత త్వరలో ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన ప్రత్యేక కమిషన్ నివేదిక సిద్ధం చేసిందని.. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ నుంచి వచ్చాక ఆమోదం పొందుతుందని వెల్లడించారు. బుధవారం సచివాలయంలో విలేకరులతో మంత్రి ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "గ్రామ పంచాయతీలకు సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలన్న సంకల్పంతో ఉన్నాం. సీఎం వచ్చాక ఈ ప్రక్రియ వేగం పుంజుకుంటుంది" అని మంత్రి వివరించారు. రాష్ట్రంలో దివ్యాంగుల పింఛన్ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఆ సొమ్మును రికవరీ చేయవద్దని మంత్రి సీతక్క ఆదేశించారు. సచివాలయంలో దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు.



# ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ అబద్ధం

- ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదు
- ఎలాంటి అనుమానాలు అవసరం లేదు
- టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం వివరణ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

టీజీఎస్ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. ఈ ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలోని డిపోల కార్యకాలపాలన్నీ

..మిగతా 3 లో



# రెండో రోజూ ఐటీ దాడులు

- సినీ ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు
- పలు కీలక పత్రాలు, నగదు స్వాధీనం

2 లో

# ఒక్కరోజు @ 56,300 కోట్లు

తరువాయి భాగం

ప్రకటించింది. ఈ మూడు ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3,400 మెగావాట్లు. వీటికి 5,440 మెగావాట్ల సామర్థ్యముండే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7,000 ఉద్యోగాలు లభిస్తాయి. దీంతో పాటు మరో అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) డేటా సెంటర్ క్లస్టర్ అందుబాటులోకి రానుంది. రూ.10వేల కోట్లతో దీనిని నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ దావోస్‌లో రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ కంపెనీ 400 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ నెలకొల్పుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,600 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అలాగే రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ స్థాపించనున్నట్లు జేఎస్‌డబ్ల్యూ సంస్థ ప్రకటించింది. అమెరికాకు చెందిన డిఫెన్స్ టెక్నాలజీ సంస్థ అనుబంధంతో ఈ యూనిట్ నెలకొల్పనుంది. దాదాపు రూ.800 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీనికి సంబంధించి దావోస్‌లో జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ అనుబంధ సంస్థ అయిన జేఎస్‌డబ్ల్యూ యూఏవీ లిమిటెడ్ బుధవారం రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దాదాపు 200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.అలాగే దిగ్గజ ఐటీ కంపెనీ హెచ్‌సీఎల్.. హైదరాబాద్‌లో కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించనుంది. హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ సి.విజయకుమార్‌తో సీఎం రేవంత్ చర్చల అనంతరం కంపెనీ ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. హైటెక్ సిటీలో 3.2 లక్షల చదరపుటడుగుల విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటుచేస్తామని, దీంతో దాదాపు 5వేల మంది ఐటీనిపుణులకు ఉద్యోగాలు లభిస్తాయని కంపెనీ తెలిపింది. కాగా.. ప్రపంచస్థాయి వసతులతో కొత్త కేంద్రాన్ని ఏర్పాటుచేస్తామని సీఈవో విజయ్ కుమార్ తెలిపారు. తాజా నిర్ణయంతో నగరంలో హెచ్‌సీఎల్ కేంద్రాల సంఖ్య ఐదుకు పెరగనుంది.

## రెండో రోజూ ఐటీ దాడులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** హైదరాబాద్‌లోని తెలుగు సినీ ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాల్లో ఆదాయపన్ను(ఐటీ) శాఖ చేపట్టిన సోదాలు రెండో రోజైన బుధవారం కూడా కొనసాగాయి. టీజీఎఫ్‌డీసీ ఛైర్మన్, వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్వాహకుడు దిల్ రాజుతోపాటు మైత్రీ మూవీ మేకర్స్ నిర్వాహకులు యెర్నేని నవీన్, యలమంచిలి రవిశంకర్, దర్శకుడు సుకుమార్, మ్యాంగో మీడియా సంస్థకు చెందిన ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ బృందాలు మంగళవారం సోదాలు చేపట్టిన సంగతి తెలిసిందే. బంజారాహిల్స్ సాగర్ సొసైటీలోని దిల్ రాజు కార్యాలయంతోపాటు జూబ్లీహిల్స్ ఉజాస్ విల్లాస్‌లోని నివాసం, ఆయన కుమార్తె హన్సితారెడ్డి, సోదరుడు నర్సింహారెడ్డి, శిరీష్ ఇళ్లు, కొండాపూర్‌లోని సుకుమార్ ఇంట్లో తనిఖీలు నిర్వహించాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లో 55 బృందాలు చేపట్టిన ఈ సోదాలు బుధవారం రాత్రి పొద్దుపోయే వరకూ కొనసాగాయి.





# డ్రగ్స్‌ను తరిమికొడదాం..

- పాలకుర్తిలో విజయవంతంగా 'సే నో టు డ్రగ్స్'
- యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహణ
- డ్రగ్స్ వినియోగం జీవితాల్ని నాశనం చేస్తుంది
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- ఉమ్మడిగా డ్రగ్స్‌పై పోరాడం
- నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి

**విశాలభారతి, పాలకుర్తి:** పాలకుర్తి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "సే నో టు డ్రగ్స్" కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఝాన్సీ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. యువతకు మాదకద్రవ్యాల వినియోగం ప్రభావాలపై అవగాహన కల్పించి, డ్రగ్స్ లాంటి సమస్యలపై సమాజాన్ని ఏకం చెయ్యడం మనందరి బాధ్యత అని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. యువత తమ జీవితం, భవిష్యత్తు పట్ల బాధ్యత కలిగి ఉండాలని, డ్రగ్స్ వంటి మోజును పూర్తిగా నివారించాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యను సమాజం ఉమ్మడిగా ఎదుర్కోవాలని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు, యువతతో కలిసి డ్రగ్స్‌ను పూర్తిగా నిరాకరించాలి అనే నినాదం చేస్తూ ఎమ్మెల్యే నేతృత్వంలో ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞలో యువత తాము డ్రగ్స్‌కు నో చెప్పి, తమ జీవితాన్ని సకారాత్మక మార్గంలో నడిపించేందుకు సిద్ధమని అంగీకరించారు. అనంతరం పాలకుర్తి ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. యువత దేశానికి మూలస్తంభమని, వారిపై డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల ప్రభావం పడటం ఆందోళనకరమని పేర్కొన్నారు. డ్రగ్స్‌ను నివారిస్తేనే సురక్షిత సమాజం నెలకొంటుందని, దీని కోసం విద్యా సంస్థలు, కుటుంబాలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. డ్రగ్స్‌కు నో చెప్పండి, జీవితానికి అవును చెప్పండి" అనే నినాదాన్ని అనుసరిస్తూ యువతకు స్ఫూర్తినిచ్చారు. యువత సృజనాత్మకతను ప్రోత్సహించే కార్యక్రమాలు, స్పోర్ట్స్, ఆర్ట్స్ వంటి అంశాలను ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. యువత డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై పూర్తిగా అవగాహనతో ఉండాలని, నైతికత, విలువలు కలిగి సమాజంలో ఉత్తమ వ్యక్తులుగా ఎదగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, అధికారులు, వివిధ మండల అధ్యక్షులు, నియోజకవర్గ యువజన అధ్యక్షులు, వివిధ మండల యువజన అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.



# మహారాష్ట్రలో ఘోరం
# నెత్తురోడిన రైలు పట్టాలు

తరువాయి భాగం

ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగలేదని.. అవన్నీ పుకార్లేనని తెలుస్తోంది. ప్రయాణికులు అనవసరంగా భయపడటంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని ప్రాథమికంగా గుర్తించారు. పట్టాలపై పడిన ప్రయాణికులను కర్ణాటక ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టడంతో వారి మృతదేహాలు ఛిద్రం అయిపోయాయి. వారి తల మొండం వేరు కావడం.. తలలు కూడా రెండు ముక్కలు అయ్యాయి. ఘటనా స్థలంలో ఉన్న కొందరు వీటికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అక్కడి భీతావహ పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం అవుతోంది.ఇప్పటివరకు ఈ ఘోర రైలు ప్రమాదంలో 8 మంది ప్రయాణికులు మృతి చెందగా.. 40 మందికిపైగా గాయపడినట్లు గుర్తించారు. అయితే మృతుల సంఖ్య, గాయపడిన వారి సంఖ్య ఇంకా భారీగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇక రైలు ప్రమాదానికి సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది.. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతదేహాలను గుర్తించే పనిలో పడ్డారు. ఈ రైలు ప్రమాద ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశాలు జారీ చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు సీఎం యోగి సంతాపం తెలిపారు.

# ఒక్కో కిడ్నీ రూ.50 లక్షలు..

తరువాయి భాగం

పాటు ఇతర రాష్ట్రాల నుంచి డోనర్లను రప్పించి కిడ్నీలు అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నలుగురు పేషెంట్లను పోలీసులు విచారించారు. తమిళనాడుకు చెందిన నస్రీనా బాను, ఫిరోజ్ బేగం నుంచి కిడ్నీలు తీసుకుని కర్ణాటకకు చెందిన బీఎస్ రాజశేఖర్, కృపాలత అనే మహిళకు ఈ నెల 17న కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ చేసినట్లు గుర్తించారు. చికిత్స పొందుతున్న నలుగురిని మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. హాస్పిటల్ సీజ్ చేసి.. పరారీలో ఉన్న డాక్టర్ సుమంత్ కోసం గాలిస్తున్నారు. ఇక ఈ ఘటనపై తెలంగాణ హెల్త్ మినిస్టర్ దామోదర రాజ నర్సింహ సీరియస్ అయ్యారు. సరూర్‌నగర్ అలకనంద హాస్పిటల్ కిడ్నీ రాకెట్ పై ప్రభుత్వం నిజానిర్ధారణ కమిటీ వేసింది. దీంతో.. కమిటీ గాంధీ ఆసుపత్రికి రానుంది. కిడ్నీ రాకెట్ ప్రధాన సూత్రధారులపై నిజానిజాలు తెలుసుకునేందుకు కమిటీని నియమించింది ప్రభుత్వం. ఉస్మానియా మాజీ సూపరింటెంట్ నాగేందర్ నేతృత్వంలో నెఫ్రాలజిస్ట్, యూరాలజిస్ట్‌లతో కలిపి హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో.. అలకనంద హాస్పిటల్‌ని కమిటీ పరిశీలించింది. హాస్పిటల్స్ సీజ్‌లో ఉండటంతో కమిటీ సభ్యులు గాంధీ హాస్పిటల్‌కు వెళ్లారు.మరోవైపు.. కిడ్నీ రాకెట్ వ్యవహారంపై రంగారెడ్డి జిల్లా డీఎం అండ్ హెచ్‌వో మాట్లాడుతూ.. అలకనంద సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌కి కేవలం ఆరు నెలల క్రితం 9 బెడ్స్‌కి అనుమతులు ఇచ్చామని తెలిపారు. కానీ ఈ ఆసుపత్రిలో దారుణంగా, ఇష్టారాజ్యంగా ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలు చేస్తున్నారని అన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ఆస్పత్రి యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇప్పటికే అలకనంద ఆస్పత్రిని సీజ్ చేసాం.. శాశ్వతంగా ఈ ఆస్పత్రిని మూసివేసే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని చెప్పారు. ప్రభుత్వం, ఆరోగ్య శాఖ మంత్రి ఈ అంశం పై చాలా సీరియస్‌గా ఉన్నారని డీఎం అండ్ హెచ్‌వో తెలిపారు. ఎంతటివారైనా వైద్యులపై చర్యలు తప్పవు.. ఇప్పటికే మెడికల్ కౌన్సిల్‌కి ఫిర్యాదు అందజేసామని డీఎం అండ్ హెచ్‌వో తెలిపారు. డాక్టర్స్ లైసెన్స్ రద్దు చేయాల్సిన అవసరం ఉంది.. ఆ దిశగా చర్యలు కౌన్సిల్ తీసుకునే అవకాశం ఉందన్నారు. ఇద్దరు తమిళనాడు నుంచి ఇద్దరు కర్ణాటక నుంచి రావడంతో భాష సమస్య వచ్చింది.. కిడ్నీ మార్పిడి జరిగిన విషయాన్ని దాచే ప్రయత్నం చేశారు.. ఇప్పటికే ఆస్పత్రిలో ఎక్కడ కూడా కిడ్నీ మార్పిడి సర్జరీ జరిగినట్టుగా రాతపూర్వకంగా ఆధారాలు లేకుండా జాగ్రత్త పడ్డారని డీఎం అండ్ హెచ్‌వో పేర్కొన్నారు. ఇలాంటివి పునరావృత్తం కాకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఇలాంటి సర్జరీలు చేయడంపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసాం.. పూర్తి స్థాయి రిపోర్ట్ ప్రభుత్వానికి అందజేస్తామని డీఎం అండ్ హెచ్‌వో పేర్కొన్నారు.

# గాంధీ భవన్‌లో ఫైటింగ్

తరువాయి భాగం

బాహాబాహీకి దిగారు. యూత్ కాంగ్రెస్‌లో పదవుల కోసమే ఇరు వర్గాల నేతలు కొట్టుకున్నట్లు సమాచారం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పదవులు కట్టబెడుతున్నారని కొత్తగూడెం యూత్ కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. ఘర్షణకు దిగిన ఇరు వర్గాలను పోలీసులు చెదరగొట్టారు. ఈ సందర్భంగా పదవుల విషయంలో కొత్తగూడెంకు చెందిన నాయకులు అభ్యంతరం వ్యక్తం చేయగా అది రెండు వర్గాల మధ్య వాగ్వాదానికి దారితీసింది. అది కాస్తా మరింత ముదిరి వివాదంగా మారింది. ఈ క్రమంలో రెండు పక్షాలు తీవ్ర ఆగ్రహానికి గురికావడంతో వారు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. రెండు వర్గాలు చీలిన నేతలు బాహాబాహీకి దిగారు. ఇతర పార్టీల నుంచి ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి వచ్చి యూత్ కాంగ్రెస్‌లో చేరిన వారికి పదవులు ఇవ్వడంతో పార్టీలో చాలా కాలంగా పనిచేస్తున్న నాయకులకు మింగుడుపడలేదు. దీంతో కొత్తగూడెం యువజన కాంగ్రెస్ నేతలకు చిర్రెత్తుకొచ్చింది. తమకు దక్కాల్సిన పదవులను నిన్నకాక మొన్న పార్టీలో చేరినవారికి ఇస్తారా అంటూ పార్టీ పెద్దలను నిలదీశారు. అయినా వివాదం సద్దుమణగకపోవడంతో బుధవారం గాంధీభవన్‌లో ఇరువర్గాలు సమావేశమై పెద్దలతో చర్చించాలని నిర్ణయించారు. అనుకున్న ప్రకారం బుధవారం గాంధీభవన్‌లో సమావేశమయ్యారు.

ఈ క్రమంలోనే రెండు వర్గాల మధ్య మాటామాటా పెరిగింది. ఒకరికి వ్యతిరేకంగా మరొకరు నినాదాలు చేసుకున్నారు. ఇరు పక్షాల యూత్ కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహావేశాలకు లోనయ్యారు. ఒకరిపై ఒకరు దాడులకు తెగబడ్డారు. దీంతో గాంధీభవన్‌లో హైటెన్షన్ నెలకొంది. కాగా గాంధీభవన్‌లో గొడవ గురించి తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవలసిన నేతలు తరుచూ వివాదాల సృష్టించడాన్ని సీనియర్ నేతలు తప్పుపట్టారు. ఇటీవల బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు దాడి చేసిన ఘటన పై కూడా వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.



# భార్యను చంపి ముక్కలు చేసి..
# కుక్కర్‌లో ఉడికించిన భర్త

తరువాయి భాగం

దర్యాప్తు చేపట్టారు. గత కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయని తెలుసుకున్న పోలీసులు.. గురుమూర్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. తానే భార్యను హత్య చేశానని అంగీకరించాడు. మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా చేసి కుక్కర్‌లో ఉడికించానని, ఆ తర్వాత వాటిని జిల్లెలగూడ చెరువులో పడేసినట్టు తెలిపాడు. గురుమూర్తి చెప్పిన విషయాలపై ఆధారాలు సేకరించే పనిలో ప్రస్తుతం పోలీసులు ఉన్నారు. మృతదేహం ఆనవాళ్ల కోసం గాలింపు చేపట్టారు. గురుమూర్తి గతంలో ఆర్మీలో పనిచేసి రిటైరయ్యారు. ప్రస్తుతం కంచన్‌బాగ్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. 13 ఏళ్ల క్రితం వెంకటమాధవితో గురుమూర్తికి వివాహం జరిగింది. వారికి ఇద్దరు సంతానం. వెంకటమాధవి మిస్సింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని, త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని మీర్‌పేట పోలీసులు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు

- మహిళల స్వావలంబన కోసమే ఆత్మీయ భరోసా
- రోడ్లు, తాగునీటి సమస్యలు పరిష్కరిస్తాం
- గ్రామసభలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**విశాలభారతి, పాలకుర్తి:** రాయపర్తి మండలం కొలనాపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన పలు పథకాలు, కార్యక్రమాల అమలుపై గ్రామస్థులతో చర్చించి, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. రైతుల సమస్యలు, వారి అవసరాలపై చర్చించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని ఆడబిడ్డల భద్రత, శ్రేయస్సు కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఆత్మీయ భరోసా పథకం ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు. అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తామని చెప్పారు. రేషన్ కార్డుల ద్వారా వారికి నిత్యావసర వస్తువుల సరఫరా చేయడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఇండ్లకు అర్హత పొందిన పేద కుటుంబాలకు గృహాల కల్పనలో ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇంటిపథకాలను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామస్తులు తాము ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, అభివృద్ధి అవసరాలను ప్రజలు వారికి వివరించారు. రోడ్లు, తాగునీటి పథకాలు, పింఛన్లు, విద్యుత్ వంటి సమస్యలపై వారు స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో నేరుగా మాట్లాడటం ద్వారా పాలనలో పారదర్శకత, బాధ్యతాయుతమైన విధానాలను పటిష్ఠం చేయాలని తన ఉద్దేశాన్ని వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు, వారి అవసరాలపై చర్చించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
23.01.2025
హైదరాబాద్
epaper:vishalabharathi.com
www.vishalabharathi.com
3
vishalabharathi Telugu Daily



## రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే

విశాలభారతి, స్టేట్ బ్యూరో:రాష్ట్రంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగానే రాష్ట్రంలో అన్నదాతలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారన్నారు. బుధవారం మంచిరేవులలోని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి నివాసంలో భారాస రైతు అధ్యయన కమిటీ తొలి సమావేశం జరిగింది. నేతలు పువ్వాడ అజయ్, నిరంజన్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, జోగు రామన్న, రసమయి బాలకిషన్, యాదవరెడ్డి, అంజయ్య యాదవ్, బాజిరెడ్డి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. పలు అంశాలపై చర్చించిన అనంతరం అక్కడే కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. "రైతుబంధు, రుణమాఫీ పేరిట రూ.లక్ష కోట్లను నేరుగా 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేసిన ముఖ్యమంత్రి దేశ చరిత్రలో కేసీఆర్ ఒక్కరే. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల్లో అపారమైన ఆత్మవిశ్వాసం ఉండేది. రైతు ఆత్మహత్యలను గణనీయంగా తగ్గించిన రాష్ట్రంగా తెలంగాణను కేంద్ర ప్రభుత్వమే పార్లమెంటులో ప్రశంసించేలా చేసిన ఘనత కేసీఆర్‌దే. కానీ, రైతు డిక్లరేషన్ పేరిట రాహుల్‌గాంధీ నాయకత్వంలో వరంగల్ వేదికగా రైతులకు కాంగ్రెస్ ఎన్నో హామీలను ఇచ్చింది. రూ.2 లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతుభరోసా, మద్దతు ధర, బోనస్ ఇవ్వడంతోపాటు విస్తారంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామంది. వాటిని అమలు చేయడంలో దారుణంగా విఫలమైంది.



## ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ అబద్ధం

తరువాయి భాగం

ఆర్టీసీ ఆధీనంలోనే కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఎలక్ట్రిక్ బస్సుల పేరిట ఆర్టీసీ డిపోలు ప్రైవేట్ సంస్థల పరిధిలోకి వెళ్లిపోతున్నాయనే దుష్ప్రచారం పూర్తి అవాస్తవమని పేర్కొంది. ఎలక్ట్రిక్ బస్సుల మెయింటనెన్స్, చార్జింగ్ మినహా ఆపరేషన్స్ అంతా ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతుందని, అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ఆర్టీసీ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలియజేసింది. కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ ప్రకారమే పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నామని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం పేర్కొంది. ఈ పాలసీ ప్రకారం హైదరాబాద్‌తో సహా వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, తదితర ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చామని ఆర్టీసీ స్పష్టం చేసింది. జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ రూట్లలో ఎక్కువగా ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ తిప్పుతోంది. కేంద్ర ప్రభుత్వ ఫాస్టర్ అడాప్షన్ అండ్ మ్యానుఫాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికిల్స్(ఫేమ్)1 స్కీమ్‌లో భాగంగా 2019 మార్చిలో 40 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్(జీసీసీ) పద్ధతిన ప్రవేశపెట్టారు. పుష్పక్ పేరుతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మార్గంలో ఈ బస్సులను సంస్థ నడుపుతోంది.2023 మార్చిలో కేంద్ర ప్రభుత్వ నేషనల్ ఎలక్ట్రిక్ బస్ ప్రోగ్రాం(ఎన్ఈబీపీ) కింద 550 ఇంటర్ సిటీ ఎలక్ట్రిక్ బస్సులకు, 500 సిటీ బస్సులకు సొంత టెండర్ ద్వారా ఆర్డర్ ఇచ్చామని ఆర్టీసీ యాజమాన్యం తెలిపింది. వాటిలో 170 సిటీ, 183 జిల్లాల బస్సులు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. ప్రైవేట్ సంస్థల జాప్యం వల్ల మిగతా ఎలక్ట్రిక్ బస్సులు రావడంలో ఆలస్యం జరుగుతోందని, ఈ ఏడాది మే వరకు మిగిలిన బస్సులు అందిస్తామని ప్రైవేట్ సంస్థలు పేర్కొన్నట్లు యాజమాన్యం తెలియజేసింది.ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్‌లోని ఆరు డిపోలతో పాటు వరంగల్ 2, కరీంనగర్ 2, నిజామాబాద్ 2 డిపోల్లో ఈ ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. ఎలక్ట్రిక్ బస్సులను నేరుగా కొనాలంటే వ్యయంతో కూడుకున్న పని. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ మేరకు గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్(జీసీసీ) పద్ధతిన అంటే బస్సు తిరిగే కిలోమీటర్ల ప్రకారం కంపెనీలకు చెల్లింపులు చేయడం జరుగుతుందని యాజమాన్యం తెలిపింది. సంస్థలో కొత్త బస్సులు కొనుగోలు చేయడం లేదనడంలో వాస్తవం లేదని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 2,500 కొత్త బస్సులను ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ ప్రకటించింది.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- అర్హులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు
- పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ఏ ఒక్కరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు
- ప్రతిపక్షాలవి అసత్య ప్రచారాలు
- తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



నూతనకల్, విశాలభారతి:

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. బుధవారం నూతనకల్ మండలంలోని మిర్యాల గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఆసభలో పాల్గొని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మాట్లాడారు. పదేళ్ల బిఆర్ఎస్ పేదలకు రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనను ప్రతి పక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని పేర్కొన్నారు.
కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హత కలిగిన వారికి పారదర్శకంగా పథకాలను అందజేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో MPDO సునీత,APO శ్రీరాములు, RI గారు సీసీ ముత్తయ్య,కార్యదర్శి రమేష్,AEO భవ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు మెంచు చక్రయ్య గారు, దరిపెల్లి వీరన్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇరుగు కిరణ్, కనకటి పల్ల వెంకన్న, గుణగంటి వెంకన్న, మాజీ సర్పంచ్ గాజుల వెంకటయ్య, కోటిరెడ్డి అనంతుల మధు మరికంటి అశోక్ అంగన్వాడి సిబ్బంది గ్రామ సిబ్బంది, ముఖ్య నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ప్రజాప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

- గతంలో బిఆర్ఎస్ ప్రజలను పట్టించుకోలేదు
- నాలుగో వార్డు ప్రజాపాలన సభలో వడ్డేపల్లి విద్యా విజయేందర్ రెడ్డి

పెద్ద అంబర్పేట్,విశాలభారతి:

ప్రజాప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ ప్రజాపాలనలో భాగంగా నాలుగో వార్డ్ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజయేందర్ రెడ్డి అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందజేసే బాధ్యత సంబంధిత అధికారులు బాధ్యతగా తీసుకోవాలని ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. గత ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకోలేదని పది సంవత్సరాల BRS పాలనలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఒక రేషన్ కార్డు గానీ పేదవాడికి ఇండ్ల స్థలం గాని ఇల్లు గాని నిర్మించిన దాఖలు లేవన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి అందజేయడమే ప్రజాపాలన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు, రెవిన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు ,మహిళా సోదరీమణులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వాలీబాల్ టోర్నమెంట్ లో క్రీడాకారులందరూ పాల్గొనాలి

- వాలీబాల్ టోర్నమెంట్ను కల్చరల్ వెల్ఫేర్& స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి,విశాలభారతి:

కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన T.G CM CUP వాలీబాల్ టోర్నమెంట్ను కల్చరల్ వెల్ఫేర్ & స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేసిన సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ రమ్య గ్రౌండ్ లో పర్యవేక్షణలో భాగంగా వాలీబాల్ ఆడుతూ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులతో కాసేపు సరదాగా ఆడిగడపారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 24 నాడు జరిగే T.G CM CUP వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభమై 26 నాడు ముగుస్తాయన్నారు. ఈకార్యక్రమంలో క్రీడాకారులు అందరూ పాల్గొని వాలీబాల్ టోర్నమెంట్ను విజయవంతం చేయాలని శేరి సతీష్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి, విట్టల్ రెడ్డి, రఘు, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, అధ్యక్షురాలు సంధ్యారాణి, పొన్నం రజిత, AMC వైస్ చైర్మన్, రేష్మ, మేకల మైఖేల్, మస్తాన్ రెడ్డి, సునీల్ యాదవ్, కొండల్ రెడ్డి, శివ చౌదరి, ముస్తఫా, నయన్ బాయ్, అల్లావుద్దీన్, అశోక్, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, బాబురావు, రామకృష్ణారెడ్డి, గిరినాయుడు,నాయకులు, నాయకురాలు, క్రీడాకారులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పార్టీ బలోపేతానికి కృషి చేయండి

- పాలకుర్తి ఎమ్మెల్యే ఝాన్సీ యశస్విని రెడ్డి
- ఎమ్మెల్యే తో కొండాపురం గ్రామ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ మర్యాదపూర్వక కలయిక
- నూతన కమిటీకి ఎమ్మెల్యే అభినందనలు

పాలకుర్తి,విశాలభారతి:

కొండాపురం గ్రామ పార్టీ బలోపేతంకి కృషి చేయండని పాలకుర్తి ఎమ్మెల్యే ఝాన్సీ యశస్విని రెడ్డి అన్నారు. బుదవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండాపురం గ్రామంలో నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ కమిటీ యూత్ అధ్యక్షుడు కన్నబోయిన రాజు, ఉపాధ్యక్షుడు కోలా రాకేష్,జనరల్ సెక్రెటరీ పాక మహేందర్ లు పాలకుర్తి నియోజకవర్గఎమ్మెల్యే ఝాన్సీ యశస్విని రెడ్డిని మర్యదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ కమిటీకి ఆమె అభినందనలు తెలిపి గ్రామ పార్టీ బలోపేతంకి కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. అనవరంగా ప్రతిపక్ష పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హేమ్య నాయక్ ,మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్ , మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్ర ప్రసాద్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఖదీర్ గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంగిరేకుల మధుకర్ మరియు యువజన యూత్ కమిటీ సభ్యులు మదగాని రంజిత్ , ఆవిరిండ్ల లింగన్న, ముఖేష్, కన్నబోయిన రాజేష్ , రెడ్డబోయిన మురళి, కొలిపాక రాజు పాల్గొన్నారు





## జాతీయ రహదారి భద్రత మహోత్సవాల ర్యాలీ

- ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం - రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:

జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు 2025 పుష్కరించుకొని జిల్లా పరిషత్ హైస్కూల్ హయత్ నగర్ మండల విద్యార్థులు ఎంఈఓ శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిర , పాఠశాల పీడి నిర్మల మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మహా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం అని వివిధ రకాల నినాదాలు చేస్తూ పాఠశాల ప్రాంగణం నుండి ఎంపీడీవో ఆఫీసు మీదుగా మహా ర్యాలీ చేపట్టడం జరిగింది ఈ ర్యాలీ లో స్థానిక కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి , స్థానిక పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ,మోటార్ ట్రాన్స్ పోర్ట్ ఇన్స్పెక్టర్ అనుష ,ఆర్ టిఓ, ఎస్సైలు పాల్గొన్నారు.



## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా,విశాలభారతి:

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ గ్రామంలో 18 లక్ష రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు చర్లపల్లి కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి డీజీమ్ సతీష్ , ఏఈ సందీప్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ శివ గౌడ్, చక్రపాణి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
23.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
4
vishalabharathi Telugu Daily
GENERAL NEWS



## వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**ఎల్బీనగర్ ,విశాలభారతి :**

బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్లోని కప్పల చెరువు నుండి హయత్ నగర్ డివిజన్లోని ఆంధ్ర కేసరి నగర్ మీదుగా శారద నగర్ వరకు నిర్మించనున్న వరద నీటి కాలువ నిర్మానానికి హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అధికారులతో లెవెల్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డిఈ దామోదర్ , వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలలోనే లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలి

**ఆమనగల్లు, విశాల భారతి :**

గ్రామ సభలోనే లబ్ధిదారులు ఎంపిక చేపట్టాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి డిమాండ్ చేశారు. బుధవారం ఆమనగల్లులో ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్, ఏడాది కాంగ్రెస్ పాలనలో ఇళ్లు, రేషన్ కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే నామమాత్రంగా గ్రామసభలు నిర్వహించి కార్యకర్తలు తయారు చేసిన లిస్టులను అధికారులతో చదివించి అర్హులకు అన్యాయం చేస్తున్నారన్నారు.



# జిల్లా వైద్యాధికారి ని వెంటనే సస్పెండ్ చేయాలి

- **ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర..**
- **సరూర్ నగర్,డాక్టర్స్ కాలనీలో ఉన్న అలకానంద మల్టీస్పెషల్ హాస్పిటల్ వద్ద ఆందోళనకు దిగిన ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ సభ్యులు.**

**ఎల్బీనగర్ విశాలభారతి:**




రంగారెడ్డి జిల్లా వైద్య అధికారి వెంకటేశ్వర రావుని సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర డిమాండ్ చేశారు. సరూర్ నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలో అలకానంద హాస్పిటల్లో అక్రమంగా కిడ్నీల మార్పిడి జరుగుతుందని జిల్లా వైద్య శాఖ అధికారులు, పోలీసు యంత్రాంగం అలకనంద హాస్పిటల్ ని సీజ్ చేశారు. బుధవారం ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ధర్మేంద్ర మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా వైద్య అధికారి అనుమతులు లేని హాస్పిటల్ లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రంగారెడ్డి జిల్లా వైద్యాధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రైవేట్ హాస్పిటల్లో పై ప్రత్యేక టీమును పెట్టి విస్తృత తనిఖీలు చేయాలని కోరారు. 9 పడకల ఆసుపత్రికి అనుమతి తీసుకుని 32 పడకల ఆసుపత్రిగా ఎలా నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు?సరూర్ నగర్,డాక్టర్స్ కాలనీలో అలకానంద మల్టీస్పెషల్ హాస్పిటల్ వద్ద ఆందోళనకు దిగిన ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (AIYF) సభ్యులు. వైద్యాధికారుల నిర్లక్ష్యం తోని ఇలాంటి హాస్పిటల్ పుట్టుకొస్తున్నాయని కమిషన్ల మత్తులో అధికారులు మునిగి తేలుతున్నారని రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేట్ హాస్పిటల్స్ నడుస్తున్నాయని పట్టించుకోవలసిన అధికారులే నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వివరిస్తున్నారని ధర్మేంద్ర మండిపడ్డారు. అనుమతులేని హాస్పిటల్ వ్యవహారం లో వైద్యాధికారులపై కూడా విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలకానంద హాస్పటల్ నిర్వాహకుడు పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ హాస్పిటల్స్ అనేక సంఘటనలను చోటుచేసుకున్న వైద్యాధికారులు తూతూ మంత్రంగా వివరిస్తున్నారని హైదరాబాదులో దాదాపు 90 శాతం హాస్పిటల్స్ ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా నడుస్తున్నాయని ధర్మేంద్ర తెలిపారు.

**అలకనంద హాస్పిటల్ ని పరిశీలించిన కమిటీ సభ్యులు..**

సరూర్నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలో కిడ్నీలను అక్రమంగా అమ్ముకుంటున్న అలకనంద హాస్పిటల్ ని సీజ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో ఉస్మానియా హాస్పిటల్, మహేశ్వరం గవర్నమెంట్ హాస్పిటల్ నుండి నాలుగురు సభ్యులతో కలిపి ప్రభుత్వం ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. డాక్టర్ నాగేందర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మల్లికార్జున్, కిరణ్మయి, సాధనరాయ్ అలకానంద హాస్పిటల్ ని పరిశీలించారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు ఉంటాయని తెలిపారు.



## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

- **తుక్కుగూడ మున్సిపాలిటీ వార్డు సభలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**
- **రేపటితో ముగియనున్న వార్డు ,గ్రామ సభలు**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :**

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హత ఉన్నవారందరికి అందేలా అధికారులు అందరూ సమిష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఈ నెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు నాలుగు రోజులు ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగిందని ఆ వెరిఫికేషన్ జాబితాను గ్రామ, వార్డు సభలలో సభ్యులకు వినిపించి అనర్హులు మరియు అర్హత ఉండి జాబితాలో లేని వారి గురించి సభలలో ఏర్పాటు చేసిన కౌంటర్లో దరఖాస్తులను స్వీకరించి మళ్లీ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తుది జాబితాను రూపొందించడం జరుగుతుంది అని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించి రైతుభరోసా అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీకి మరియు కార్డులో మార్పులు చేర్పుల కోసం ప్రజాపాలన కార్యక్రమం మరియు సోషియో ఎకనమిక్ సర్వే ద్వారా సేకరించిన డాటా ఆధారంగా దరఖాస్తు చేసుకున్న వారి జాబితా సిద్ధం చేయడం జరిగిందని ఆ జాబితాలో అభ్యంతరాలు మరియు అర్హత ఉండి జాబితాలో పేర్లు లేని వారు సభలలో ఏర్పాటు చేసిన కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని గ్రామ/వార్డు సభల సమావేశానికి రాని వారు మండల కేంద్రాల్లో/ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇల్లు లేని వారిలో సొంత ఇంటి జాగా ఉండి కొంత మంది సొంత ఇంటి జాగా లేని వారు మరియు నివాసానికి యోగ్యం కానీ ఇండ్లలో ఉంటున్న వారు చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి లిస్టు తయారు చేయడం జరిగిందని ఆ లిస్టులో పేరు లేని వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. గ్రామ, వార్డు సభలో చదివే లిస్టులో పేర్లు లేని వారు ఎవరు ఆందోళన చెందకుండా గ్రామ/పట్టణ సభలు మరియు మండల కేంద్రాల్లో/ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని అధికారులందరు సమిష్టిగా పని చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ వార్డు సభలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, మహేశ్వరం తహాశీల్దార్ సైదులు, తుక్కుగూడ మున్సిపల్ చైర్ పర్సన్ హేమలత రాజు, వైస్ ఛైర్మన్ వెంకట్ రెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

- **కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి,విశాలభారతి:**

కాంగ్రెస్ హయాంలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లుపై అధికారులు నిర్వహిస్తున్న సర్వే విధానంపై ఆయన బుధవారం స్థానిక నాయకులతో కలిసి బోయినపల్లి డివిజన్లో పర్యటించారు.సర్వే జరిగిన తీరుపై ఆయన దరఖాస్తుదారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటుంది అన్నారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు,సంక్షేమ కార్యక్రమాలపై రేవంత్ రెడ్డి సర్కారు ప్రతినిత్యం మానిటరింగ్ చేస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పది ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఒక్క ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన పాపాలు పోలేదని రమేష్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మల్లికార్జున్ యాదవ్ , అంజత్, ముస్తఫా, షహేన్షా, అస్లాం, షఫీ, ఆఫ్టర్, శ్రావణి ,సభ తదితరులు పాల్గొన్నారు

## రెండు లక్షలలోపు రుణమాఫీ ఊసే లేదు !

- **అన్ని అర్హతలు ఉండి రాని వారి సంగతేంటి ?**
- **రెండు లక్షల పైబడి ఉన్న రుణమాఫీ చేస్తారా ?**
- **రైతుల్లో ఆందోళన**

**విశాలభారతి, భీమదేవరపల్లి :**

ఊరూరా గ్రామసభలలో అన్ని అర్హతలు ఉండి 2 లక్షల లోపు రాని వారు, ఆ పై ఉన్న రైతులకు రుణమాఫీ చేయాలని గ్రామసభల్లో తీర్మాణం చెయ్యాలని రైతులు కోరుతున్నారు. భీమదేవరపల్లి మండలం లోని చాలా గ్రామాల్లో ఇప్పటివరకు అన్ని అర్హతలు ఉండి, వివిధ కారణాలతో 2 లక్షల లోపు రుణమాఫీ కానివారు, అదేవిధంగా 2 లక్షల పైబడి ఉన్నవారికి రుణమాఫీ రాక ఆందోళన చెందుతున్నారు. 2 లక్షల రుణమాఫీ 100 % అయిందని రాజకీయనాయకులు చెప్పడం ఎంతవరకు సమంజసం. ఆధార్ అక్షర దోషాలు, బ్యాంక్ అకౌంట్, ఉమ్మడి రేషన్ కార్డ్ లాంటి చిన్న కారణాలతో రుణమాఫీ పొందని రైతులు ఎందరో ఉన్నారు. స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కచ్చితంగా రెండు లక్షల లోపు వారికి, అర్హులైన రెండు లక్షల పైబడి ఉన్న వారికి కూడా రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. కానీ ఇంతవరకు అమలులో సాధ్యం కావడం లేదు. ఏ ఏ ఊళ్ళోలలో 100% రుణమాఫీ అయినదో చెప్పలేని పరిస్థితుల్లో నాయకులున్నారు. ఈ విషయంలో ఇప్పటికైనా స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని రుణమాఫీకి కృషి చేయాలని అన్నదాతలు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు.



## ముదిరాజుల సంక్షేమాభివృద్ధి కోసం కృషి చేస్తా

- **ఆకుల నరేందర్ ముదిరాజ్**

**కూకట్ పల్లి,విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కాసాని వీరేశ్ ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్ బాలానగర్ డివిజన్ ముదిరాజ్ నూతన కమిటీకి నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి బాధ్యతలు అప్పగించిన ముదిరాజ్ సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు ముదిరాజుల సంక్షేమం అభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర మహిళ అధ్యక్షరాలు మేకల శారద,హైదరాబాద్ జిల్లా అధ్యక్షరాలు B.మాలతి,నాంపల్లి అధ్యక్షులు,Rసాయిలు,కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్,బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఇంచార్జి అంబటి శ్రీనివాస్, A బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి,చిల్కూరు హరిచందు,పంజా రాంచందర్,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ లక్ష్మయ్య ,మహంకాళి శివశంకర్,కుక్కల రమేష్ అన్న,కుక్కల రాజు పటేల్,ఎడ్ల మోహన్ రెడ్డి,నూతన ముదిరాజ్ కమిటీ సభ్యులు, భారీ సంఖ్యలో ముదిరాజ్ కులస్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రతిభకు పదును పెట్టాలి

- **విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి**
- **సృజనాత్మకతకు పదును పెట్టాలి**
- **హెచ్ ఎం నర్సింహ**
- **యాచారం ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

విద్యార్థులు తమ ప్రతిభకు పదును పెట్టి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని యాచారం ఉన్నత పాఠశాల హెచ్ఎమ్ నర్సింహా అన్నారు. బుధవారం యాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు ఎప్పటికప్పుడు తమ ప్రతిభకు పదును పెట్టాలని అన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా తాము మారుతుండాలని అన్నారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికితీయడమే ఉపాధ్యాయునికి లక్ష్యం కావాలన్నారు. బావిభారతాన్ని నిర్మించేది ఈనాటి బాలలేన్నారు. అటువంటి బాలబాలికలు మంచి నడవడిక, సత్ప్రవర్తన ఏర్పరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంద్ జోసెఫ్, గోవర్ధన్ చారి, గోపాల్, జగదీశ్ సీతారాం లక్ష్మీయ్య, భోజయ్య, మల్లేష్, శ్రీదేవీ, నీరజ, విజయ కుమారి, గాయత్రి కుమారి,పద్మావతి, సునీత, మమత, కళావతి విద్యార్థులు పాల్గొన్నారు.




## రాంగ్ పార్కింగ్ చేస్తే జరీమానాలు తప్పవు

- **శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి.**
- **సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం.**

**సూర్యాపేట, విశాలభారతి**

ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలుంటాయని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్సై సాయిరాం హెచ్చరించారు. రోడ్డు భద్రత మాసోత్సవల్లో భాగంగా బుధవారం సూర్యాపేటలోని స్థానిక ఈనాడు జంక్షన్ వద్ద వాహన చోదకులకు రాంగ్ పార్కింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్ పార్కింగ్, ఓవర్ స్పీడ్, ఇన్సూరెన్స్ లేక పోవడం వంటి కారణాలచే ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమిస్తే చట్టరీత్యా కఠిన చర్యలుంటాయని తెలిపారు. వ్యాపారస్తులు, వాహనదారులు పార్కింగ్ కోసం ప్రత్యామ్నాయ స్థలాలను చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కొత్త బస్టాండ్, 60 ఫీట్ రోడ్డు, ఖమ్మం ఎక్స్ రోడ్తో పాటు పలు ప్రాంతాల్లో ఇరువైపుల ఉన్న వ్యాపారులు తమ కస్టమర్ల వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డుపై నిలుపరాదని అన్నారు. వైన్స్, బ్యాంక్, షాపింగ్ మాల్స్ వద్ద రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నారని తెలిపారు. త్రీ వీలర్ అటోలు కూడా రోడ్డు పైనే పార్క్ చేస్తూ రూల్స్ అతిక్రమిస్తున్నారని, నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత నెల రోజులుగా రాంగ్ పార్కింగ్ చేసిన 75 మంది పై వాహన చోదకులకు జరిమానాలు విధించినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహన చోదుకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించండి

**ఆమనగల్లు, విశాల భారతి :**

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని అధికారులు కోరారు. బుధవారం ఆమనగల్లో ట్రాఫిక్ నిబంధనపై విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డు భద్రత, నియమ నిబంధనలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, తహసిల్దార్ లలిత, ఎంపీడీవో కుసుమ, కమిషనర్ వసంత, ఎస్ఐ వెంకటేష్ పాల్గొన్నారు



## ఆర్టిజన్స్ ను తక్షణమే కన్వర్షన్ చేయాలి

- ఆర్టిజన్స్ జెఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ యన్నమల్ల నరేందర్.
- జిల్లా జేఏసీ చైర్మన్ మేడె మారయ్య

**సూర్యాపేట, విశాలభారతి**

విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్ ను తక్షణమే కన్వర్షన్ చేయాలని ఆర్టిజన్స్ రాష్ట్ర జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ యన్నమల్ల నరేందర్, జిల్లా జేఏసీ చైర్మన్ మేడె మారయ్య డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రం లోని జమ్మిగడ్డ విద్యుత్ కార్యాలయం వద్ద టీవీ ఏసి జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆర్టిజన్స్ రిలే నిరాహార దీక్షలు బుధవారానికి మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో గత 20 సంవత్సరాలుగా ఎవరికి ఆటంకం కలిగించకుండా విధులు నిర్వహిస్తున్నామని, అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా మమ్మల్ని గుర్తించిందని కానీ బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్స్ ను అమలు చేస్తూ రెగ్యులర్ ఉద్యోగులకు, ఆర్టిజన్స్ కు వ్యత్యాసం కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్ లను జూనియర్ లైన్ మెన్ లు గా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. చాలీచాలని వేతనాలతో జీవనాన్ని గడుపుతున్నామని కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించేలా కన్వర్షన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్స్ జిల్లా కన్వీనర్ కొండ నకులుడు, కో కన్వీనర్ అక్కినపల్లి శ్రీశైలం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం,యాకయ్య, జిల్లా వైస్ చైర్మన్ తిరపయ్య, జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ దాసోజు రవీంద్ర చారి, డివిజన్ ప్రెసిడెంట్ సంకేపల్లి దయాకర్ రెడ్డి, మహిళా నాయకులు నిమ్మనగోటి నాగమణి, జి. దీప్తి, పి.లక్ష్మమ్మ, జి. శివలీల, ఎండీ సఫియా, ఈశ్వరమ్మ, శ్రీవిద్య, పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తాం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి
- అనాజ్ పూర్ గ్రామసభకు హాజరైన ఎమ్మెల్యే, అధికారులు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి'**



ప్రజాపాలనలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడించారు. ప్రజాపాలన లో భాగంగా బుధవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని అనాజ్ పూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో పాటుగా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నాం. మహాలక్ష్మి గృహజ్యోతి గ్యాస్ సబ్సిడీ రైతురుణమాఫీ వంటి పథకాలను అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కింది. అంతేకాకుండా గ్రామ సభలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇల్లు లేని పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు , భూమి లేని పేదవాళ్ళకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రూ.12 వేలు. భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఎకరానికి రూ . 12 వేలు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అందజేస్తామని తెలియజేశారు. అనాజ్ పూర్ గ్రామంలో నివసించే ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తామని, సామాజిక భవనాలు నిర్మిస్తామని అన్నారు . ఇల్లు కట్టుకోవడానికి భూమిలేని పేరు పేదలకు ఇందిరమ్మ ఇంటి స్థలాలు అందజేస్తామని తెలిపారు. ఈ సంక్షేమ పథకాలు అందజేసే బాధ్యత సంబంధిత అధికారులు బాధ్యతగా తీసుకోవాలని ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచించారు. గత ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకోలేదని పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఒక్కటి రేషన్ కార్డు , పేదవాడికి ఇండ్ల స్థలం , ఇల్లు నిర్మించిన దాఖలు లేవన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి అందజేయడమే ప్రజాపాలన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి , వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి , మండల తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి ,మండల అభివృద్ధి అధికారి శ్రీవాణి రెడ్డి , మాజీ జడ్పీటీసీ బింగి దాసు గౌడ్ , బుర్ర మహేందర్ గౌడ్, విద్యుత్ ఏఈ నరేందర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు



## గ్రామ సభలో దరఖాస్తుల స్వీకరణ

- అర్హుల జాబితా గ్రామసభల్లో ప్రదర్శన

**ఆర్మూర్, విశాల భారతి**

ఆర్మూర్ నియోజకవర్గంలో గ్రామసభలు ఆయా గ్రామ పంచాయతీలలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు నిర్వర్తించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల కొరకు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి అర్హుల జాబితా ప్రకటించారు. అర్హత కలిగి ఉండి లిస్టులలో పేరు రానివారు మరల దరఖాస్తు చేసుకోవాలని అధికారులు లబ్ధిదారులకు గ్రామ సభలో సూచించారు. ఆర్మూర్ నియోజక వర్గం నందిపేట్ మండలంలోని మాయాపూర్, సిద్ధాపూర్, లక్కంపల్లి, ఐలాపూర్, ఆలూరు మండలంలోని దేగం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలనే దృక్పథంతో పేదలకు సంక్షేమ పథకాలు అందించాలని ఉద్దేశంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వర్తింప చేస్తామని హామీ ఇచ్చారు.

**జనవరి 26 నుండి పథకాలు ప్రారంభం:**

జనవరి 26 నుండి ప్రభుత్వం లాంఛనంగా ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. కుల గణన ప్రభుత్వం వద్ద ఉన్న కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్ధిదారుల తాత్కాలిక జాబితా సిద్ధం చేశారు. నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాను గ్రామసభలో ప్రజల ముందు వెల్లడించారు. అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నారు.

**సాగుకు యోగ్యం కానీ భూమికి రైతు భరోసా కట్:**

'సాగుకు యోగ్యం కానీ భూమిని గుర్తించి రైతు భరోసాను కట్ చేస్తున్నట్లు తెలుస్తుంది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టా ఉన్న రైతులందరికీ రైతుబంధును అమలు చేశారు. గుట్టలు, ఇతర భూములకు కూడా రైతు బంధు ఇవ్వడంతో ప్రజాధనం దుర్వినియోగం అయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతికి తావు లేకుండా, పంటలు పండించే భూమికే రైతు భరోసాను ఇచ్చి రైతులను ఆదుకోవాలని యోచిస్తుంది. అదే విధంగా సాగులో ఉన్న భూములతో పాటు, సాగుకు యోగ్యంగా ఉన్న భూములకు రైతు భరోసా ఇస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది.

**దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ:**

అర్హత కలిగి ఉండి దరఖాస్తులు చేసుకోవాలనుకునేవారు దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ జరుగుతుందని అధికారులు నందిపేట్ మండలంలోని మాయాపూర్ గ్రామంలో గ్రామ ప్రజలకు తెలియజేశారు. లిస్టులో పేర్లు ఉన్నవారే కాకుండా జాబితాలో పేర్లు రానివారు తర్వాత దరఖాస్తులను స్వీకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్ గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రుద్ర వెంకటేష్, వ్యవసాయ అధికారి అబ్దుల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన

**సూర్యాపేట, విశాల భారతి**

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ బాలునాయక్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బుధవారం రాయినిగూడెం వికాస్ ఫార్మసీ కళాశాలలో రోడ్డు భద్రతా నియమాలు, షీ టీమ్స్, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా హెచ్ సి ఇరుగు బాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని , సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని సూచించారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని, మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దని, వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎ ఎస్ఐ సాలయ్య మాట్లాడుతూ.. ఎవరైనా అపరిచితులు వేధింపులకు గురి చేస్తే షీ టీం నెంబర్ 8712686056 కు సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. ఫిర్యాదులను గోప్యంగా ఉంచుతామని, టి సేఫ్ యాప్ ను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు వికాస్ ఫార్మసి కాలేజ్ హెచ్ ఓ డి నీల,స్వరూప,ఏవో వినయ్ కుమార్, షీ టీమ్స్ ఎ ఎస్ ఐ సాలయ్య, కానిస్టేబుల్ ఉమా మహేశ్వర్ కళాబృందం, ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, నాగార్జున చారి, వికాస్ కాలేజ్ ఫ్యాకల్టీ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఈనెల 30, 31న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

**ఆమనగల్లు, విశాల భారతి:**

బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నాలుగు మండలాల కూడలి ఆమనగల్లు మున్సిపాలిటీ కేంద్రం లోని కాటమయ్య గుట్టపై ఈనెల 30, 31 తేదీలలో పబ్బతి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాల బుధవారం ఆహ్వాన పత్రికను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కంఠమహేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో ఉన్నటువంటి గీతా కార్మికులు, గౌడ సోదరులందరూ గర్వించే విధంగా ఆమనగల్లులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గీతా కార్మిక కమ్యూనిటీ భవన్ నిర్మాణానికి నిధులు కేటాయించి తమ వంతు సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాలూకా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కంఠమేశ్వర దేవాలయ చైర్మన్ చుక్కల్లాజి గౌడ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యాచారం యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, తాలూకా గౌడ సంఘం ఉపాధ్యక్షులు, కంఠమేశ్వర దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గంగా రవీందర్ గౌడ్, తాలూకా గౌడ సంక్షేమ సంఘం కార్యదర్శి, కంఠమేశ్వర దేవాలయ కమిటీ ఆర్థిక కార్యదర్శి గజ్జ పెద్ద బాలకృష్ణ గౌడ్, ఆమనగల్లు మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు చుక్క నిరంజన్ గౌడ్, ఆమనగల్లు మున్సిపాలిటీ గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గోదా సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

- ఆచారి

**ఆమనగల్లు, విశాల భారతి:**

ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్ సూచించారు. బుధవారం ఆమనగల్ మున్సిపాలిటీ ఆరో వార్డులో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను వారు కౌన్సిలర్ దివ్య శ్రీకాంత్ సింగ్తో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీలో సీసీ రోడ్లు వేగవంతంగా జరుగుతున్నాయని దశల వారీగా అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కండే హరిప్రసాద్, కౌన్సిలర్ విజయ్ కృష్ణ, శ్రీశైలం యాదవ్, చెన్నకేశవులు, కో ఆప్షన్ నెంబర్ శ్రీధర్, బూత్ అధ్యక్షులు గుజ్జరి శ్రీను, ఉపాధ్యక్షులు కామోజీ సాయికుమార్ బిజెపి నాయకులు రామ్ రెడ్డి, శ్రీశైలం యాదవ్గా, శీను, గజ్జి బాలకృష్ణ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు





## రూ.220 కోట్లతో ఆదర్శ మున్సిపాలిటీగా తెల్లాపూర్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.17 కోట్ల 82 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

**పటాన్ చెరు(తెల్లాపూర్),విశాలభారతి**

తెల్లాపూర్ మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో 17 కోట్ల 82 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు స్థానిక మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్ లతో కలిసి..శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజలు అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల ఆర్థిక అభ్యున్నతి, అభివృద్ధికి పాటుపడిన వారే నిజమైన నాయకులు అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం ప్రతి వార్డులో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు, రేడియల్ రోడ్డు, మున్సిపల్ కార్యాలయం, జలమండలి రిజర్వాయర్లు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ప్రతి ఒక్కరి ఆర్థిక అభ్యున్నతికి కృషి చేశామని తెలిపారు. భవిష్యత్తులోనూ మున్సిపల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఒకే రోజు 17 కోట్ల 80 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం, 23.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily





## మైసిగండి మైసమ్మ దేవాలయ హుండీ లెక్కింపు

- ఆదాయం రూ.15,04,074

**ఆమనగల్లు, విశాల భారతి :**

కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవాలయంలో బుధవారం హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ట్రస్ట్ రమావత్ శిరోలీపంతు, ఈవో స్నేహలత, జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శేఖర్ సమక్షంలో హుండీ లెక్కించారు. 76రోజులకు గాను రూ. 15,04,074 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో స్నేహలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పి భాస్కర్, యాదగిరి, కృష్ణ, చంద్రయ్య,రాములు,పత్య, హర్షవర్ధన్,కెనరా బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లికంటి పార్వతమ్మకు ఘన నివాళులు



**మునుగోడు విశాల భారతి**

మండలంలోని వెలగల గూడెం గ్రామానికి చెందిన సీపీఐ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాతృమూర్తి నెల్లికంటి పార్వతమ్మ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ TGTCFC మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్, TRICOR మాజీ చైర్మన్ రాంచంద్రనాయక్, మాజీ సర్పంచ్ సురిగి చలపతి , పోగుల ప్రకాశ్, ఈదులకంటి కైలాస్ గౌడ్, తీర్పారి వెంకన్న యాదవ్, శ్రవణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు ఇవ్వకుండా ఎమ్మెల్యే ఆపుతున్నారు

- ముత్యాల సునీల్ కుమార్

**బాల్కొండ, విశాల భారతి**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే పథకాలను లబ్ధిదారులకు అందకుండా ఉద్దేశపూర్వకంగానే బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నాడని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన మోర్తాడ్ ప్రజా నిలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి యేడాది కాలం గడిచింది.బాల్కొండ ఎమ్మెల్యేగా ప్రశాంత్ రెడ్డి గెలిచి కూడా సంవత్సరం అవుతుంది. ఈ సంవత్సర కాలంలో ఆయన ఎమ్మెల్యేగా గెలిచాను అన్న విషయం మర్చిపోయి ప్రభుత్వం ఆయనకు ప్రోటోకాల్ మర్యాదలు ఇచ్చినా ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనడం లేదన్నారు.గతంలో అధికారంలో ఉన్న వారి పార్టీ కనీసం రేషన్ కార్డులు,పింఛన్లు ఇవ్వకుండా ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీయించిందని ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా ఎంత కష్టమైనప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే రెండు పథకాలు అమలు చేసిందన్నారు. 10 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డుల సమస్యను తీరుస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12వేల ఆర్థిక సహాయాన్ని అందించే పథకాలను అమలు చేయబోతుందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు కలిపి 246 కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూరయ్యాయి. మంజురై మూడు నెలలు గడుస్తుందని మరో వారం రోజుల్లో చెక్కుల గడువు తీరిపోతుందని అధికారులు ఎంత విన్నవించినా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి చెక్కులు పంచడానికి రాకుండా ప్రోటోకాల్ ని అగౌరవపరుస్తున్నారని తెలిపారు. గతంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు రావాలంటే సంవత్సరాల తరబడి ఎదురు చూసేవారని, ఈ ప్రజా ప్రభుత్వంలో మూడు నెలలకే చెక్కులు మంజూరు చేసిన ఎమ్మెల్యే నిర్వాకం వల్ల లబ్ధిదారులకు అందకుండా పోతుందని అన్నారు. ప్రోటోకాల్ ను అడ్డు పెట్టుకొని చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆపుతున్నారని అన్నారు. గతంలో ఉద్యోగులు జీతాల కోసం వేచి చూసే వారిని, పేద ప్రజలు పింఛన్లు సక్రమంగా అందక ఇబ్బంది పడే వారిని అన్నారు. ప్రజలందరికీ వెంటనే చెక్కులు పంపిణీ చేయాలని ఆయన హెచ్చరించారు. నాలుగు పథకాలకు సంబంధించి ప్రజా పాలన గ్రామసభలు జరుగుతుంటే కొందరు తొత్తులని ఆ సభలకు పంపించి అధికారుల మీద దాడి చేయాలంటూ ఉసురుగల్పుతున్నారని ఈ పద్ధతి మంచిది కాదని ఆయన పద్ధతిని మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి మండల అధ్యక్షుడు సంకేట రవి, మోర్తాడ్ మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు,వేల్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి,ఎర్గట్ల మండల పార్టీ అధ్యక్షుడు దేవారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు అనిల్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య,జక్క రాజేశ్వర్, అన్ని మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.



## నెల్లికంటి పార్వతమ్మకు నివాళులర్పించిన మందుల సత్యం

**మునుగోడు విశాల భారతి**

వెలగల గూడెం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తల్లి నెల్లికంటి పార్వతమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మునుగోడు బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మందుల సత్యం బుధవారం ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు రావుల ఐలయ్య కుండే వెంకటేష్ మునుగోడు మండల నాయకులు బండారు శ్రీనివాస్, బిక్షం ,శ్రీకాంత్,శంకర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## కురుమ యువ చైతన్య సమితి 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

- భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్

**మునుగోడు విశాల భారతి**

భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి క్యామ మల్లేష్ బుధవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కురుమ యువ చైతన్య సమితి కురుమలతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేవైసీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుండె వెంకటేష్ నల్గొండ జిల్లా కేవైసిఎస్ అధ్యక్షులు రావులయ్య ఐలయ్య కేవైసీఎస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మునుగోడు నియోజకవర్గ కేవైసీఎస్ ఇన్చార్జి మందుల సత్యం కేవైసీఎస్ మునుగోడు మండల అధ్యక్షులు బండారు శ్రీనివాస్ కేవైసీఎస్ మునుగోడు మండల ప్రధాన కార్యదర్శి మందుల సైదులు గట్టుప్పల్ మండలం కేవైసీఎస్ అధ్యక్షులు బండ శ్రీకాంత్ దెందే బిక్షం ఆది కృష్ణయ్య నర్రి వెంకటేశం నర్రి నరసింహ నర్రి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



## నిరసనలు, నినాదాలతో దద్దరిల్లిన గ్రామసభలు

- రెండు లక్షల వరకు రుణమాఫీ కాలేదంటూ రైతుల నిరసన
- జాబితాలో పేర్లు లేవంటూ ఆందోళన
- అర్హులందరూ మళ్లీ దరఖాస్తు చేసుకోండి
- ఎంపీడీవో వీరేశం

**విశాలభారతి భీమదేవరపల్లి :**

మండలంలోని ముల్కనూర్, కొత్తపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభ నిరసనలు, నినాదాలు, ఆందోళనలతో గందరగోళంగా మారింది. ముల్కనూర్ గ్రామసభలో రైతులు అన్ని అర్హతలు ఉండి రుణమాఫీ కాలేదంటూ నిరసన తెలిపి, నినాదాలు చేయడంతో పోలీసులు వారిని బయటకు పంపించారు. కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జాబితాలో తమ పేర్లు ఎందుకు రాలేదని పలువురు దరఖాస్తు దారులు ఆందోళన చేపట్టారు. గ్రామస్తులు అధికారులతో వాగ్వాదానికి దిగడంతో గ్రామసభలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇష్టం వచ్చిన వారికి సంక్షేమ పథకాలు ఇచ్చుకుంటూ వెళితే గ్రామసభ దేనికంటూ ముల్కనూర్ లో రైతులు ప్రశ్నించారు.



## కాంగ్రెస్ గ్రామ సభల పేరిట ప్రజలను మోసం చేస్తుంది

- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**బాల్కొండ, విశాల భారతి**

ప్రజాపాలన గ్రామ సభలను రెండు రోజులుగా గమనిస్తుంటే ఈ గ్రామ సభలు బోగస్ సభలలా ఉన్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన వేల్పూర్ మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ఈ ప్రజాపలనా గ్రామ సభల పేరిట ప్రజలను మోసం చేస్తున్నదని తెలిపారు. రేవంత్ రెడ్డి ఎన్నికలప్పుడు 6 గ్యారంటీలు,420 హామీలు 100 రోజుల్లో ఇస్తా అని కాంగ్రెస్ కు ఒట్లేయించుకుని గద్దెనెక్కాడని అన్నారు. ఇప్పుడు చెప్పింది ఇవ్వమంటే అప్లికేషన్ల పేరిట ప్రజలను జిరాక్స్ సెంటర్ లకు, మీ సేవ సెంటర్ లకు, మండలాఫీసుల చుట్టుత సంవత్సరం పాటు తిప్పి ఇప్పుడు గ్రామ సభలు అంటూ ఒక్క హామీ సక్రమంగా నెరవేర్చటం లేదన్నారు. గతంలో ఇచ్చిన అప్లికేషన్లు ఎటుపోయినయి ఎక్కడ పడేశారని ప్రశ్నించారు. సర్పంచు, ఎంపిటిసిల ఎన్నికలోస్తున్నాయని ప్రజలను మభ్యపెట్టేందుకే ఈ గ్రామ సభల డ్రామా, ఈ ఎన్నికల అయిపోయినంక గ్రామ సభల్లో ఇచ్చిన అప్లికేషన్లు కూడా పడేస్తారా అని ప్రశ్నించారు. గ్రామ సభలు పేరుకే పెడుతున్నారని గ్రామ సభలు ఉట్టియే అని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పినోళ్ళకే ఇండ్లు,రేషన్ కార్డులు వస్తాయి అని మీ కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అంటున్నారని తెలిపారు. అర్హులైన లబ్దిదారులందరు మీ పేరు లబ్ధిదారుల లిస్ట్ లో ఈ గ్రామ సభలోనే పెట్టాలని పట్టు పట్టండి. అప్పుడే మీకు న్యాయం జరుగుతాదని తెలిపారు. రెండు రోజులుగా చూస్తున్నాం. అనేక గ్రామాల్లో లబ్ధిదారులు వారి పేర్లు లిస్ట్ లో లేకపోతే అధికారులను నిలదీస్తున్నరు.మీరు కూడా అడగండి మీకు తోడుగా మా గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉంటారు భయపడకండని అన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని, ఎగ్గొట్టిన వానాకాలం రైతుబందును ఇవ్వాలనీ, ఎండాకాలం పంటకు 12000 వేలు కాదు 15000 రైతు భరోసా ఇవ్వాలని ఈ గ్రామ సభల్లో అధికారులను అడగండి రైతులకు వేముల పిలుపునిచ్చారు. కోడలికి 2500, అత్తకు 4000 పెన్షన్ ఏమయిందని, తులం బంగారం ఏమయిందని ఈ గ్రామ సభలో అడగండి అని మహిళలకు పిలుపునిచ్చారు. 5 లక్షల ఫీజ్ కార్డు, స్కూటీ లు, 4000 నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారని యువతీ యువకులకు పిలుపునిచ్చారు.

**సునీల్ కుమార్ కి సూచించిన ఎమ్మెల్యే వేముల:**

10 ఏండ్ల నుండి తన మీద ఏడుస్తున్నవు, ఇప్పటికైనా తన మీద ఏడుపు ఆపి,మీరు బాల్కొండ నియోజకవర్గ అధికార పార్టీ ఇంచార్జ్ కాబట్టి ముఖ్యమంత్రితో బాల్కొండ నియోజకవర్గంలోని రుణమాఫీ కానీ 31000 మంది రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయించు,ఎగ్గొట్టిన రైతు బంధు,కొడళ్లకు 2500,అత్తకు 4వేల ఫించన్లు ,తులం బంగారం ఇప్పియమని అడగండి అని అన్నారు. అప్పుడు నువ్వు సిపాయివి అయితవు కానీ తన మీద ఏడిస్తే సిపాయివి కావు అని ఎమ్మెల్యే వేముల సూచించారు. ఈ మీడియా సమావేశంలో బద్దం ప్రవీణ్ రెడ్డి,నాగధర్ రెడ్డి, దేవేందర్,దోన్ కంటి నర్సయ్య,చౌట్పల్లి రవి,ఆర్మూర్ మహేష్, డొల్ల రాజేశ్వర్,చైర్మన్ లు మోహన్ రెడ్డి, రాజేశ్వర్,సామ మహిపాల్,రేగుళ్ల రాములు,తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన దురాజ్ పల్లి లింగమంతుల స్వామీ జాతర టెండర్ల ప్రక్రియ

**సూర్యాపేట, విశాల భారతి**

దురాజ్ పల్లి లింగమంతుల స్వామి జాతర సందర్భంగా ఎగ్జిబిషన్, చిరు దుకాణంల కాళిస్థలం, మిఠాయి, స్వీట్స్, వరి పేలాలు, బొంగులు, చెరుకు గడలు, జాతర చుట్టూ విద్యుత్ సరఫరాకు టెండర్లు పిలువగా అట్టి టెండర్లను టెండరుదార్ల సమక్షంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ బుధవారం టెండర్ బాక్స్ లను ఓపెన్ చేశారు. ఎగ్జిబిషన్ ఐటమ్స్ 15 దరఖాస్తులు జారీ చేయగా 7 మెంబర్స్ టెండర్లు సమర్పించగా 35 లక్షల 35 వేలకు తండ నాగేందర్, అత్యధిక రేటు రూ.35,50,000 లకు ఎల్.గోపాల్ కృష్ణా టెండర్ దక్కించుకున్నారు. చిరుదుకాణములు, కాళీ స్థలంలకు 9 మందికి దరఖాస్తులు జారీ చేయగా 5 మెంబర్స్ టెండర్లు సమర్పించగా రూ.24,04,650 లకు మామిడి కిరణ్ టెండర్ దక్కించు కున్నారు. మిఠాయి స్వీట్లకు 8 దరఖాస్తులజారీ చేయగా 4 మెంబర్స్ టెండర్లు సమర్పించగా రూ.6,60,000 లకు ఎం.ఏ.వాజిద్ మియా టెండర్ దక్కించుకున్నారు. మిఠాయి, స్వీట్లకు 8 దరఖాస్తులు జారీ చేయగా 4 గురు టెండర్ సమర్పించారు కానీ అంచనా రేటు రూ 3,30,000ల కంటే తక్కువ రేటు కోట్ చేసినందున రీకాల్ టెండర్ పిలవడం జరుగుతుంది. వరీ పేలాలు బొంగులకు 5 దరఖాస్తులు జారీచేయగా 2 మెంబర్స్ టెండర్ వేయగా రూ.1,80,000 లకు ఎండీ నశీరుద్దీన్ టెండర్ దక్కించుకున్నారు. అదే విధంగా జాతర చుట్టూ విద్యుత్ సరఫరాకు 2 దరఖాస్తులు జారీ చేయగా 1 మెంబర్ టెండర్ సమర్పించి మొండికత్తి జానకి రాములు 89,000 లకు టెండర్ ను దక్కించు కున్నారు.. 20222023 జాతరలో మున్సిపాల్టీకి టెండర్ల మీద ఆదాయం రూ 56,43,754 రాగా ఈసారి రూ 68,83,650 మున్సిపాల్టీకి సమకూరనుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎండి.గౌసుద్దీన్,యస్.యస్.ప్రసాద్,ఇండ్ల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## సోచ్ ఆర్గనైజేషన్‌కు విరాళం

**మణుగూరు, విశాలభారతి:**



సోచ్ ఆర్గనైజేషన్, హైదరాబాద్‌కు రూ. 31,000 విలువైన చెక్కును అందజేసే కార్యక్రమం ఎక్సలెంట్ పాఠశాలలో బుదవారం నాడు నిర్వహించారు. ఈ విరాళం పాఠశాల విద్యార్థులు, తమ సామాజిక బాధ్యతగా, సమిష్టిగా సేకరించిన నిధుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ మోహమ్మద్ ఖాదర్ డైరెక్టర్ యూసుఫ్, ఛైర్మన్ యాకూబ్ షరీఫ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యాయులు వెంకట్, రవితేజ తదితరులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, ఈ కార్యక్రమానికి విశేషంగా సహకరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మోహమ్మద్ ఖాదర్ మాట్లాడుతూ, విద్యార్థులలో సామాజిక సేవా స్పూర్తి ఉల్లాసభరితంగా పెరుగుతున్నందుకు మేము గర్విస్తున్నాము అని,ఈ ప్రయత్నం ఇతరులకు స్పూర్తిదాయకంగా ఉంటుంది అన్నారు. డైరెక్టర్ యూసుఫ్ మరియు ఛైర్మన్ యాకూబ్ షరీఫ్ విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషికి ప్రశంసలు అందజేశారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం,
23.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## న్యాయ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ జీ. భానుమతి

**మణుగూరు, విశాలభారతి :** మణుగూరు అశ్వాపురం మండలాల్లోని వృద్ధ ఆశ్రమాలను, బాలల సదనం బాల వెలుగు పాఠశాలలను బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ జీ. భానుమతి సందర్శించారు. తొలుత అశ్వాపురం మండలంలోని సీతారామపురం గ్రామంలో గల మానవీయ వృద్ధుల ఆశ్రమంను సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న వృద్ధులతో మాట్లాడారు వారి కుటుంబాలకు సంబంధించిన న్యాయపరమైన సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులతో మాట్లాడుతూ ఆశ్రమం నిర్వహణ సంతృప్తినిచ్చిందని వారిని అభినందించారు. అనంతరం మంచి కంటి నగర్ ప్రాంతంలోని ఆరిఫా అండ్ రోషిని వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న సుమారు పాతికమంది వృద్ధుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు, వారికి వారి కుటుంబం తరపున ఏమైనా న్యాయ సలహాలు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. నేపరంగా వారి సమస్యలు పరిష్కరించేందుకు న్యాయ సేవ అధికారి సంస్థ తరపున ఓ న్యాయవాది దావా వేసి సమస్య పరిష్కారానికి ఉచితంగా కృషి చేస్తారన్నారు. అనంతరం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం బాలల సదనం సందర్శించారు. సదనంకు సంబంధించిన వివరాలను సమస్యలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ న్యాయవాది నిరంజన్ రావు, మణుగూరు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు న్యాయవాది కుర్మ విజయరావు, పారా లీగల్ వాలంటీర్లు షేక్ షాహిన్, బాడిష భిక్షం, ముత్తదరపు జానకిరామ్, గుండెబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్ఐ

**విశాలాభారతి, ఎల్కతుర్తి** ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐ గా బాధ్యతలు చేపట్టిన అక్కనపెల్లి ప్రవీణ్ కుమార్ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మర్యాద పూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ, నీతి, నిజాయితీతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ నూతన ఎస్.ఐ కి సూచించారు.



# సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోండి

- పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ
- జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్

**సూర్యాపేట, విశాలభారతి** ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ ప్రజలను కోరారు. బుధవారం జిల్లాలోని చివ్వెంల మండలంలో వట్టి ఖంపహాడ్ గ్రామం పంచాయతీ కార్యాలయంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామసభల వద్ద స్పెషల్ దరఖాస్తులు అందజేస్తున్నారని దానిలో ఓపికగా వివరాలు పూర్తిచేసి మాకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఇప్పుడు గ్రామ సభలో చదివిన పేర్లు గతంలో దరఖాస్తులు పెట్టుకున్న వారి పేర్లని ,ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు దీనిలో పేరు రాని వాళ్ళు దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని కావున ప్రజలు అధైర్య పడకుండా దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ కోరారు. ప్రజలకు పథకాలపై ఎలాంటి అపోహలున్న వెంటనే అధికారులను తెలిపి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. గతంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్లకు 269, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 17 మంది, కొత్త రేషన్ కార్డు కొరకు 212 మంది, రైతు భరోసా కు 26 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని, ఈరోజు జరిగిన గ్రామసభలో మరల ఇందిరమ్మ ఇళ్లకు 28 మంది, కొత్తగా దరఖాస్తులు చేసుకున్నారని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 53 మంది, కొత్తగా దరఖాస్తులు చేసుకున్నారని నూతన రేషన్ కార్డుల కొరకు 12 మంది, దరఖాస్తులు చేసుకున్నారని రైతు భరోసా కు 2 రైతులు కొత్తగా దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఇక్కడకు రాలేకపోయిన వారు ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తులు చేసుకోవాల అనుకునేవారు మండలాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలలో కూడా వాటి దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు. ప్రజా పాలన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, మండల స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్ రెడ్డి, తాసిల్దార్ కృష్ణయ్య, విలేజ్ స్పెషల్ ఆఫీసర్ సంతోష్, ఏఈఓ వెంకటరెడ్డి, పంచాయతీ సెక్రటరీ రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీను, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





## ఎంజెఎఫ్ బలోపేతానికి కృషి చేయాలి

**కోదాడ, విశాలభారతి:** ఎంజేఎఫ్ బలోపేతానికి మాదిగ జర్నలిస్టుల కృషి చేయాలని ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు అన్నారు. కోదాడ నియోజకవర్గ ఎంజెఎఫ్ నూతన కమిటీ ఎన్నిక కోదాడ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు అధ్యక్షతన ఎంజెఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మాదిగ జర్నలిస్టులపై దాడులకు దిగిన కులం పేరుతో దూషించిన అందరం ఒకే కలిసికట్టుగా ఉండి న్యాయం జరిగే వరకు పోరాడాలని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలలో తప్పనిసరిగా మాదిగ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవటం జరిగింది. కోదాడ నియోజకవర్గ ఎంజెఎఫ్ నూతన అధ్యక్షునిగా చెరుకుపల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా చీమ చంద్రశేఖర్, మాతంగి సురేష్, ప్రధాన కార్యదర్శి తమలపాకుల లక్ష్మీనారాయణ , కోశాధికారిగా మందుల రాంబాబు, సహాయ కార్యదర్శిగా కుడుముల శివ, ఎంజెఎఫ్ కోదాడ ప్రచార కమిటీ కార్యదర్శి ఏపూరి సునీల్, రత్నాకర్, ఉపాధ్యక్షులుగా i కలకొండ బుచ్చి రాములు, కార్యదర్శిగా నేలమర్రి శ్రీకాంత్, గౌరవ సలహాదారులుగా బంక వెంకటరత్నం, తోళ్ల గురునాథం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కార్పొరేటర్ రాగం

**శేరిలింగంపల్లి-విశాల భారతి** శ్రీశ్రీశ్రీ తిరుమల వేంకటేశ్వర స్వామిని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, తనయులు రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్,అభిషేక్ యాదవ్ లతో కలిసి స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు .ఈ మేరకు ఆలయ అధికారులు,అర్చకులు కార్పొరేటర్ రాగం నాగేందర్ ని ఆలయ ప్రాంగణంలో శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో,సుభిక్షంగా ఉండేలా దీవెనలు అందించాలని,అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని ఏడుకొండల వెంకటేశ్వరున్ని వేడుకున్నట్లు తెలిపారు.



## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రధాన ఎజెండా

- గడ్డమల్లయ్య గూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ఎజెండాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని యాచారం మండలంలోని గడ్డమల్లాయ్య గూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన వార్డు , గ్రామ సభలకు విశేష స్పందన లభిస్తోందని అన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పేదలకు కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మోసం చేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అర్హులు ఎవరైనా గతంలో దరఖాస్తు చేసుకోకున్నా, ఏదేని కారణం వల్ల జాబితాలో వారి పేర్లు రాకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రేపు కూడా సమయం ఉందనీ , మరోసారి దరఖాస్తులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేయవచ్చని తెలిపారు..





## గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్టులపై అవగాహన

**సైదాపూర్, విశాల భారతి** కులవృత్తులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇక కల్లు గీత కార్మికులను ప్రమాదాల బారిన పడకుండా కాపాడేందుకు కాటమయ్య రక్ష సెఫ్టీ కిట్లను తీసుకొచ్చారు. గీత కార్మికుల ప్రమాదాలు, మరణాలు పదేండ్ల నుంచి గణనీయంగా పెరిగాయి. కల్లు తీసే సమయంలో మోకుల ముడి ఊడిపోవటం, చెట్లు ఎక్కేటప్పుడు జారటంతో కార్మికులు తాటిచెట్ల మీద నుంచి పడి ప్రాణాలు కోల్పోతున్నారు. గత పదేళ్లలో రాష్ట్రంలో 775 మంది గీత కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 2 వేల మంది శాశ్వతంగా వైకల్యం పొందారు. దీంతో గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కే సమయంలో ప్రమాదాలకు గురవకుండా సేఫ్టీ కిట్లు ఇవ్వాలని ఎక్సైజ్ అధికారులు డిసైడ్ అయ్యారు. గత రెండేండ్లుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా ఈ ఏడాది పథకం అమల్లోకి వ్చచింది. కాటమయ్య కిట్లు అందుకున్న గౌడన్నలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. చెట్లు ఎక్కేటపుడు దిగేటపడు ఈ కిట్లు చాలా సౌకర్యవంతంగా ఉన్నాయని.. ఎటువంటి ఇబ్బందులు లేవని అంటున్నారు. కల్లు తీసేందుకు ఉపయోగించే కుండలు తగిలించినా బరువుగా లేదని అంటున్నారు. నడుంకు పెట్టుకునేందుకు 3 బెల్ట్‌లు ఉన్నాయి. అవి తమను ప్రమాదాల బారిన పడకుండా కాపాడుతాయని చెబుతున్నారు. రూ. 12 వేల విలువ కలిగిన కిట్‌ను ప్రభుత్వం ఫ్రీగా ఇవ్వటం అభినందనీయమని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ అధికారి, ట్రైనర్స్ బుచ్చయ్య గౌడ్,జితేందర్,తిరుపతి,అనుగొని రవీందర్,వీరగోని శంకర్,మహేందర్,రాజు,శ్రీనివాస్,రమేష్,పంతంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆకస్మిక తనిఖీలు చేసిన విద్యాశాఖ అధికారి

- ఎంఈఓ కే.నాగయ్య

**పినపాక, విశాలభారతి:** మండలంలోని అన్ని గ్రామాలలోని పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, అలాగే కేజీబీవీ లో మధ్యాహ్నం భోజన వసతులను ఏజీహెచ్ఎస్ ఏల్చిరెడ్డిపల్లి లో జరుగుతున్న ఎస్ ఎస్ సీ స్పెషల్ టెస్ట్ హిందీ పరిశీలించడం జరిగింది. ఎంపీపీ ఎస్ ఎల్చి రెడ్డి పల్లి ఎస్టి,ఎస్సీ ఎంపీపీ ఎస్ వెంకట్రావు పేట, ఎంపియుపియస్.పోతిరెడ్డిపల్లి, జగ్గారం, చింతల బయ్యారం పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు,మధ్యాహ్న భోజనం రుచి, నాణ్యత, ఉ పాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించే విధానం పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గుండె బోయిన గూడెం,నర్లెంగల గూడెం ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. డిఎస్సీ 2024 ద్వారా నియామకమై ఆయా పాఠశా లలో నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యా యులకు పలు సూచనలు చేశారు.ప్రాథమిక స్థాయిలో విద్యా వ్యవస్థ బలోపేతం కావాలంటే నాణ్యమైన బోధన జరగాలన్నారు. ఎఫ్ఎల్ఎ న్ ఆధారంగా సులభమైన రీతిలో అర్ధవంతంగా బోధన జరిగితే విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. బోధనాభ్యసనలో విద్యార్థులు చైతన్య వంతంగా ఆహ్లాదకర వాతావరణంలో నేర్చుకుంటారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల లో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని వారు అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని వారు అన్నారు.



## ఇందిరమ్మ పథకాలు నిరుపేదల కళ్ళల్లో ఆనందం

**వాజేడు, విశాలభారతి:** తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ అన్నారు. బుధవారం వాజేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు మంజూరు చేయడానికి లబ్ధిదారుల ఎంపిక కోసం పంచాయతీల వారీగా గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు దీనిని జీర్ణించుకోలేక పోతున్న టిఆర్ఎస్ నేతలు విష ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లపాటు కనీసం ఒక్క రేషన్ కార్డు కూడా అందించలేని టిఆర్ఎస్ పార్టీ నేడు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ప్రజా ప్రభుత్వం పై ప్రజల్లో విష ప్రచారం చేయడం సరైనది కాదని దయ్యాలు వేదాలను అందించినట్లు ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గారంటీల్లో భాగంగా ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తూ ముందుకు సాగుతూ ప్రజల ఆదరణ పొందుతుందన్నారు. గ్రామ సభల్లో ఎవరికైనా మిస్ అయితే మరల వారు దరఖాస్తులు చేసుకోవాలని గ్రామసభల్లో దరఖాస్తులు అందించని వారు మండల పరిషత్ కార్యాలయంలో అందించి లబ్ధి పొందాలని వారు కోరారు ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.



## గ్రామాల పట్ల ముగ్గురు మంత్రులకి అవగాహన లేదు

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

**మణుగూరు, విశాలభారతి:** మున్సిపాలిటీ గ్రామాల పట్ల ముగ్గురు మంత్రులకి అవగాహనq లేదా అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. బుదవారం నాడు మణుగూరు సిపిఎం కార్యాలయంలో ఉపతల నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి రాజుపేట, రాయగూడెం,అన్నారం, కమలాపురం, బాపనుకుంట చాలా గ్రామాలు ఉన్నాయని. గ్రామంలో అత్యధిక మంది పేదలు ఉపాధి లేక నానా అవస్థలు ఎదుర్కొంటున్నారని గతంలో ఎన్నోసార్లు మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి గ్రామాలను గ్రామ పంచాయతీలుగా చేసి మణుగూరు మేజర్ గ్రామపంచాయతీ చేయాలని ప్రభుత్వానికి ఎన్నోసార్లు తెలియపరచమన్నారు. ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలలో ఈరోజు ఉపాధి హామీ కార్డు ఉంటేనే 12000 రూపాయలు మహిళలకు ఇస్తామని చెప్పటం ఎలా అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి గ్రామాలను ఎటువంటి షరతులు లేకుండా 12000 స్కీము అమలు చేయాలని ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఇతర పథకాల పట్ల ప్రజలు గందరగోళంతో ఉంటున్నారని ప్రభుత్వం అధికారులైన అర్హులైన వారికి స్పష్టత ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, నిమ్మల వెంకన్న, సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, కొడిశాల రాములు, పార్టీ మండల కమిటీ సభ్యులు, ములకల ఉత్తం, అల్లే సుధాకర్, గౌరీ, దొడ్డి నిర్మల, టేకుల సత్యవతి, సిహెచ్ నరసయ్య, సున్నం మల్లేష్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం,
23.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## నేరేడుచర్లలో ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేయాలి

నేరేడుచర్ల విశాలభారతి:
మున్సిపల్ కేంద్రమైన నేరేడుచర్ల పట్టణంలో ఆర్టీవో ఆఫీసు ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్, సామాజిక కార్యకర్త సుంకర క్రాంతి కుమార్ కోరారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట కేంద్రంగా ఉన్న ఆర్టీవో కార్యాలయం నేరేడుచర్ల మండలం తో పాటు పాలక వీడు, గరిడేపల్లి చుట్టుపక్క మండలాలకు సుదూర ప్రాంతంలో ఉండి వాహనదారులకు, ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్నందున నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంగా ఆర్టీవో కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే వేలాదిమంది ప్రజలకు అనుకూలంగా ఉంటుందన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆర్టీవో కార్యాలయం ఏర్పాటుకు సహకరించాలని కోరారు.

# నవజాత శిశువుకు అరుదైన మిడ్ గట్ వోల్వ్యులస్ శస్త్ర చికిత్స

- శిశువు ప్రాణాలు కాపాడిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు





శేరిలింగంపల్లి,విశాలభారతి:
నేలలు నిండకుండా పుట్టిన నవజాత శిశువు అరుదైన మిడ్‌గట్ వోల్వ్యులస్ శస్త్రచికిత్స నిర్వహించి శిశువు ప్రాణాలను కాపాడిన మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ వైద్యులు.ఈ మేరకు అందుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందం బుధవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. డాక్టర్ రవీందర్ రెడ్డి పరిగె మాట్లాడుతూ "మిడ్‌గట్ వాల్వ్యులస్ విత్ మాల్‌రోటేషన్ అనేది ప్రాణాంతక పరిస్థితి, దీనికి సకాలంలో చికిత్స చాలా అవసరమని,మాల్‌రోటేషన్ అనేది పుట్టుకతో వచ్చే (పుట్టుకలో ఉన్న) పరిస్థితి, ఇది శిశువు యొక్క చిన్న అలాగే పెద్ద ప్రేగులను వారి పొత్తికడుపు (బొడ్డు) లోపల ఉంచడాన్ని ప్రభావితం చేస్తుందన్నారు.పిండం అభివృద్ధి ప్రారంభంలో ప్రేగులు ఏర్పడతాయని,ఆ ప్రక్రియలో భాగంగా,పేగులు సరైన స్థానానికి చేరుకునే వరకు చుట్టుకొని తిరిగి,ఉదర గోడకు జోడించబడతాయని పేర్కొన్నారు.కానీ కొన్ని సందర్భాల్లో అవి సరిగ్గా కాయిల్ రొటేట్ చేయవని,దీన్నే ఇంటెస్టినల్ మాల్రోటేషన్ గా సూచిస్తుందని, వోల్వ్యులస్ అనేది పిల్లల ప్రేగులకు రక్త సరఫరాను రాజీ చేసే ప్రేగులను అసాధారణంగా తిప్పే మాల్రోటేషన్ యొక్క ప్రధాన సమస్య అని అన్నారు.అనంతరం సెంటర్ హెడ్ డాక్టర్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ నవజాత శిశువులో పేగు సంబంధమైన లోపంతో కూడిన మిడ్‌గట్ వాల్వ్యులస్‌కు సంబంధించిన అరుదైన, క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా కావడం ఇది ఆసుపత్రి యొక్క అధునాతన పీడియాట్రిక్ సర్జికల్ నైపుణ్యం నియోనాటల్ కేర్ సామర్థ్యాలను నిదర్శనం అని అన్నారు. శిశువుకు అదే నెల డాక్టర్ మధు మోహన్ రెడ్డి ,డాక్టర్ రవీందర్ రెడ్డి పరిగె డాక్టర్ నవిత ఎమ్, డా. వంశీ రెడ్డి వారి బృందం సుమారుగా 4 గంటలు కష్టపడి శస్త్రచికిత్స నిర్వహించి డ్యూడెనమ్‌ను నిఠారుగా చేసి,మెసెంటరీని వెడల్పు చేయడం, సంశ్లేషణలను విడుదల చేయడం ,అపెండెక్టమీ ప్రేగులను తిరిగి వాటి స్థానంలో ఉంచి శస్త్రచికిత్స చేశారు. తర్వాత శిశువుని ఐసీయూలో ఉంచి ఐవీ యాంటీబయాటిక్స్ పోషకాహారం అందించి,ఒక వారంలోనే నోటి ద్వారా ఫీడ్ ను అందించేలాగా చేశారు. శిశువు 27 నవంబర్ 2024న స్థిరమైన స్థితిలో 1.77 కిలోల బరువుతో డిశ్చార్జ్ చేశామని ఇప్పుడు శిశువు ప్రాణాపాయం లేదని ఎంతో ఉత్సాహంగా ఉందన్నారు. చిన్నారి తల్లిదండ్రులు మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రారంభమైన ప్రజా-పాలన గ్రామ సభలు

పినపాక, విశాలభారతి:
మండల కేంద్ర పరిధిలోని గ్రామపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి నాలుగు పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, సంబంధించి గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామ సభలో సంబంధిత అధికారులు నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పేర్లు చదివి ఇప్పించగా, పలు గ్రామ సభలో నాలుగు పథకాలకు సంబంధించి తమ పేర్లు జాబితాలో రాలేదంటూ గ్రామ సభలో ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పినపాక మండలం లోని ఉప్పాక, పాతరెడ్డి పాలెం, జనంపేట పలు గ్రామసభ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల జాబితాలో కొంతమందికి ఇందిరా ఆత్మీయ భరోసా పథకంలో తమ పేర్లు రాలేదంటూ ఉపాధి హామీ పథకంలో పనిచేసి భూమిలేని కుటుంబాలు జాబితాలో పేర్లు రాకపోవడంతో నిరుపేదలు ఆందోళన చెందారు. అధికారులు కలుగజేసుకొని భూమిలేని కుటుంబాలు ఉపాధి హామీలు 2023 24 సంవత్సరంలో 20 రోజులకు పైబడి పని చేసిన కుటుంబాలు జాబితాలో పేర్లు రానట్లయితే వారి వివరాలను సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ కృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఎం ఆర్ వో అద్దంకి నరేష్, ఆర్ఐవో. బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## ప్రజా పాలనలో పాల్గొన్న కౌన్సిలర్

- విజయ సతీష్

చౌటుప్పల్, విశాలభారతి:
పట్టణ కేంద్రంలోని 14 వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆ వార్డు కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ పాల్గొని అర్హులైన వారి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా లబ్ధిదారులు వివరాలు వెల్లడించారు. తదనంతరం వారు మాట్లాడుతూ ఇంకా ఎవరైనా దరఖాస్తుదారులు ఉన్నా లేదా ఎవరైనా మార్పులు చేర్పులు చేసుకునేది ఉన్న ఇక్కడ ఉన్న సంబంధిత అధికారుల దగ్గర దరఖాస్తులు చేసుకోగలరని వార్డు ప్రజలకు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి, వార్డు ఇన్చార్జి రవీందర్, వార్డు ఆఫీసర్ ధనమ్మ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కామిశెట్టి చంద్రశేఖర్, దొడ్డి గణేష్, తండా లక్ష్మమ్మ, ఉడుగు అర్చన,ఉడుగు రమేష్ మరియు బిల్ కలెక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.




## 'పేదలందరికీ సంక్షేమ పథకాలు'

తుర్కయంజాల్, విశాలభారతి:
కాంగ్రెస్ సర్కార్ అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ పార్టీ నాయకులు సూచించారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని యంజాల్, కమ్మగూడ, ఇంజాపూర్, ఉమర్ ఖాన్ గూడ వార్డు కార్యాలయాల్లో సభలు నిర్వహించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, అర్హులైన వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి ప్రతి అందజేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న నేడు సంక్షేమ పాలన కోసం లబ్ధిదారులు ఎంపిక చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పుల్లగుర్రం కీర్తనావిజయానంద్ రెడ్డి, గుండా భాగ్యమ్మ ధనరాజ్, మేతరి అనురాధ దర్శన్, నాయకులు బచ్చిగళ్ల రమేష్, చెక్క బాలనరసింహ, మేతరి శంకర్, గుడ్ల అర్జున్, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

- భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి
- అధికారులతో కలిసి మాక్స్ సొసైటీలో పర్యటన

పటాన్ చెరు,విశాలభారతి
డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అధికారులను కోరారు. డివిజన్ పరిధిలోని మాక్స్ సొసైటీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య గురుంచి జలమండలి, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేటర్ సింధు పర్యటించారు. మ్యాక్ సొసైటీ కాలనీలో డ్రైనేజీ లీకేజీ సమస్యను జలమండలి అధికారులతో పరిశీలించారు. మ్యాన్ హోల్స్ శుభ్రం చేసి అవసరమున్న చోట పైపులైన్ సైజ్ పెంచి, కొత్త డ్రైనేజీ పైప్ లైన్ లకు ప్రతిపాదనలు పెట్టాలని సూచించారు. ఎంఎంటీఎస్ దగ్గర కల్వర్టు పనులకు ప్రతిపాదనలు పెట్టాలని, గుంతలు ఉన్న చోట ఇన్స్టెంట్ రిపేర్ టీం ద్వారా వెంటనే గుంతలు పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం శివ కృష్ణ, ఇంజినీరింగ్ ఏఈ దివ్య తేజ, మ్యాక్ సొసైటీ కాలనీ డైరెక్టర్లు శ్రీనివాస్, రామ రావు, కాలనీ వాసులు పాపయ్య, యాది రెడ్డి, పాటి సత్యనారాయణ, దేవేంద్ర చారి, సలీం తదితరులు పాల్గొన్నారు.




## సమాజిక సేవలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

- కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

శేరిలింగంపల్లి,విశాలభారతి:
హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఐడిబిఐ బ్యాంక్ సౌజన్యంతో విద్యార్థులకు చైర్లు,కంప్యూటర్ టేబుల్స్, అంప్లిఫైర్,స్పీకర్ సెట్, అల్మరాలు,వంట సామానులను బుధవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఐడిబిఐ బ్యాంక్ రీజినల్ హెడ్ సందీప్ పట్నాయక్,కూకట్ పల్లి డిజీఎం మురళీధర్ తో కలసి స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ,ఐడిబిఐ బ్యాంక్ మంచి మనసుతో,మానవతా దృక్పథంతో విద్యార్థులు, స్కూల్ సిబ్బందికి అవసరమైన చైర్లు,కంప్యూటర్ టేబుల్స్, అంప్లిఫైర్, స్పీకర్ సెట్, అల్మరాలు,వంట సామానులు అందించడం అభినందించదగ్గ విషయం అన్నారు.ఇలాగే ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా సమాజానికి తన వంతు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. అలానే విద్యార్థులు మంచి ఆహ్లాదకరమైన వాతావరణం, అద్భుతమైన స్కూల్ ప్రాంగణం,మంచి అనుభవం ఉన్న బోధనా సిబ్బంది, కార్పొరేట్ స్కూల్స్ లో కూడా లేని వసతులు, సౌకర్యాలూ కలిగి వుండటం విద్యార్థుల అదృష్టమన్నారు.ఈ సదుపాయాలు ఉపయోగించుకొని మంచి మార్కులతో స్కూల్ కు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలతో ఉన్నత స్థాయిలో వుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐడిబిఐ బ్యాంక్ ఉన్నతాధికారులు,సిబ్బంది, స్కూల్ ప్రిన్సిపాల్,ఇన్చార్జి, బోధనా సిబ్బంది,నాయకులు పాల్గొన్నారు.



## మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

- ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి,విశాలభారతి;
మియాపూర్ డివిజన్ పరిధిలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాడు శ్రీకాంత్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని బికే ఎనక్లేవ్ కాలనీలో తలెత్తిన డ్రైనేజీ సమస్యను కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు వారితో కలసి పరిశీలించారు.ఈ సంధర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ బికే ఎన్క్లేవ్ కాలనీలో తలెత్తిన డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని వాసులకు హామీ ఇచ్చారు. అలాగే డివిజన్ పరిధిలోని కాలనీలలో ఎలాంటి సమస్యలను అతని దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు వెళ్లవెల అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. కాలనీలో ఎక్కడ సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బికే ఎన్క్లేవ్ కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,కాలనీ వాసులు ప్రతాప్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,లింగ మూర్తి రాజు,స్వామి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆదిభట్లకు మంత్రి రాక

- రూ. 25 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం



ఇబ్రహీంపట్నం,విశాలభారతి:
రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీలో నేడు సినిమాటోగ్రఫీ , రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించనున్నారు. మున్సిపాలిటీలో రూ. 25 కోట్లతో రోడ్ల విస్తరణ , పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారని మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఆయన ఆదిభట్లకు రానున్నారని అన్నారు. అనంతరం ఆదిబట్లలో నిర్వహించే పబ్లిక్ మీటింగ్ లో పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. మధ్యాహ్నం 01.30 గంటలకు ఆదిబట్ల నుంచి హైద్రాబాద్ కు తిరుగుప్రయాణం అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు , కార్యకర్తలు , శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని నిరంజన్ రెడ్డి కోరారు.




## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు

- గున్గల్ గ్రామంలో విజయవంతంగా గ్రామసభ

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:
అర్హులందరికీ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అమలవుతాయని యాచారం తాసిల్దార్ అయ్యప్ప తెలిపారు. యాచారం మండలంలోని గున్గల్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభ బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అర్హులు లబ్ధిదారులు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉండి పనిచేస్తుందని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ తప్పనిసరిగా రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే వారికి నిరంతర ప్రక్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శోభ రాణి, ఆర్ ఐ రామకృష్ణ, పి ఏసీఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొడవకంటి శ్రీనివాస్ రెడ్డి , బాసాని బుచ్చిరెడ్డి,మచ్చ లక్ష్మణ్ , కాశమల్ల యాదయ్య,గిరమోని రవీందర్ పాల్గొన్నారు


## యాదగిరి గుట్టలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వామీని దర్శించి ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి,విశాలభారతి:
యాదగిరి గుట్ట లక్ష్మి నరసింహ స్వామీ గిరి ప్రదక్షిణలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీనీ దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ సుసంపన్నంగా సుఖః సంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సునీత మహేందర్ రెడ్డి,గాదరి కిషోర్,రాజ్యసభ సభ్యుడు లింగయ్య యాదవ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుడు హఫీజ్ పేట్ డివిజన్ గౌరవ అధ్యక్షులు వాల హరీష్ రావు, జాగృతి వేణు,ముద్దంగుల మల్లేష్, మజీద్ బండ రవి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఆ కారణంతోనే చేయలేకపోయా

దిగ్గజ నటి, దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలి బయోపిక్‌లో నేషనల్ అవార్డు విన్నర్ నిత్య మీనన్ నటించబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 'ది ఐరెన్ లేడీ' పేరుతో ప్రియదర్శని అనే దర్శకురాలు ఈ సినిమాను తెరకెక్కించున్నట్లు మేకర్స్ తెలిపారు. దీనికి సంబంధించి ఫస్ట్ లుక్‌ని కూడా విడుదల చేసింది చిత్రబృందం. అయితే అనుకొని కారణాల వలన ఈ ప్రాజెక్ట్ మధ్యలోనే ఆగిపోయింది. కాగా ఈ చిత్రం ఆగిపోవడానికి గల కారణాన్ని తాజాగా వెల్లడించింది నటి నిత్య.తలైవి జయలలిత బయోపిక్ చేయాలని మేం ఎంతో ఆశపడ్డాం. దీనికి సంబంధించి నా ఫస్ట్ లుక్ కూడా చిత్రబృందం విడుదల చేసింది. అయితే మా సినిమా ప్రకటించిన వెంటనే 'తలైవి' అని సినిమా వచ్చింది. కంగనా రనౌత్ నటించిన ఈ చిత్రం నేరుగా థియేటర్లలోనే విడుదలయ్యింది. అయితే ఈ సినిమా వచ్చాక మేం కూడా అదే కథతో వస్తే రిపీటవుతుంది కదా అని సందేహించాం. కానీ మా నాన్న మాత్రం జయలలిత బయోపిక్‌లో కచ్చితంగా నటించమని అడిగారు. ఈ క్రమంలోనే ఏం చేయాలా అని ఆలోచిస్తుండగా.. రమ్య కృష్ణ క్వీన్ అంటూ జయలలిత బయోపిక్ వెబ్ సిరీస్ వచ్చింది. దీంతో ఒకే కథతో ఇప్పటికే రెండు సినిమాలు వచ్చాక.. మేం కూడా చేస్తే కచ్చింతంగా రిపీట్ అవుతుందని అనుకుని ఈ ప్రాజెక్ట్‌ని మధ్యలోనే ఆపేశాం అంటూ నిత్య మీనన్ వెల్లడించింది.గతేడాది తిరుచిత్రబలం సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న ఈ భామ.. ఆ తర్వాత వరుస ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెడుతుంది. ఇటీవల నిత్య కథానాయికగా నటించిన తమిళ చిత్రం 'కాదలిక్క నేరమిల్లై' సినిమా సంక్రాంతి కానుకగా విడుదలైంది. జయం రవి హీరోగా నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ మిక్స్‌డ్ టాక్‌తో రన్ అవుతుంది. ప్రస్తుతం ధనుష్ దర్శకత్వంలో వస్తున్న 'ఇడ్లీ కడై' అనే సినిమాలో నటిస్తుంది ఈ భామ.





## డాకు మహారాణి అందం



పదేళ్ల క్రితం టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ప్రగ్యా జైస్వాల్ ఆశించిన స్థాయి స్టార్‌డం దక్కించుకోలేక పోయింది. మిర్చిలాంటి కుర్రాడు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయినా కంచె సినిమాతోనే ఎక్కువ మంది ఈ అమ్మడిని గుర్తు పట్టడం మొదలు పెట్టారు. వరుణ్ తేజ్‌కి జోడీగా నటించి మెప్పించిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్ మరోసారి తన అందంతో ఆకట్టుకుంది. సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా హీరోయిన్‌గా కంటే ఎక్కువగా సోషల్ మీడియా ద్వారానే పాపులారిటీని ఈ అమ్మడు సొంతం చేసుకుంది. ఇన్‌స్టాలో ఈ అమ్మడికి దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్ ఉన్నారు. తన సోషల్ మీడియా ఫాలోవర్స్ కోసం రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేసే ప్రగ్యా జైస్వాల్ తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి నడుము అందం చూపిస్తూ క్లీవేజ్ షో చేసిన ముద్దుగుమ్మ అంతకు మించి అన్నట్లుగా తన అందంతో ఆకట్టుకుంది. ప్రతిసారి సింప్లీ సూపర్ అనిపించే విధంగా ఫోటోలకు ఫోజ్‌లు ఇచ్చే ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్ మరోసారి తన అందంతో అలరించింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ ఈ ఫోటోలు చెప్పకనే చెబుతున్నాయి. అందమైన ఈ అమ్మడి ఫోటోలు ఎప్పటిలాగే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక ఈ అమ్మడు బాలకృష్ణతో అఖండ సినిమాలో నటించి హిట్ దక్కించుకున్న విషయం తెల్సిందే. ఆ సినిమా తర్వాత ప్రగ్యా జైస్వాల్ కెరీర్ ఊపందుకుంటుందని అంతా భావించారు. కానీ పెద్దగా ఆఫర్లు రాలేదు. కానీ ఇండస్ట్రీలోనే ఉండే విధంగా అడపా దడపా ఆఫర్లు వచ్చాయి. తాజాగా సంక్రాంతి కానుకగా వచ్చిన డాకు మహారాజ్ సినిమాలో బాలకృష్ణకు జోడీగా నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రగ్యా జైస్వాల్ మరో విజయాన్ని బాలకృష్ణతో దక్కించుకుని టాలీవుడ్‌లో మరికొంత కాలం కొనసాగే అవకాశంను దక్కించుకుంది. ముందు ముందు సీనియర్ హీరోలకు ఈమె మోస్ట్ వాంటెడ్ అవుతుందా అనేది చూడాలి.

## ఇచ్చుకుందాం బేబీ..

విశ్వక్‌సేన్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'లైలా'. రామ్ నారాయణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సాహు గారపాటి నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలో 'ఇచ్చుకుందాం బేబీ..' అంటూ సాగే రెండో గీతాన్ని ఈ నెల 23న విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.లియోన్ జేమ్స్ సంగీతంలో రొమాంటిక్ గీతంగా ఆకట్టుకుంటుందని, నాయకానాయికల మధ్య కెమిస్ట్రీ ప్రధానాకర్షణగా నిలుస్తుందని చిత్రబృందం పేర్కొంది. ఈ సినిమాలో విశ్వక్‌సేన్ బ్యూటీపార్లర్ నడిపించే మోడల్ సోనూగా, లైలా అనే అమ్మాయిగా రెండు పాత్రల్లో కనిపించనున్నారు. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కు మంచి స్పందన లభించిందని, రొమాన్స్, యాక్షన్, కామెడీ అంశాలతో ఈ సినిమా మెప్పిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, రచన: వాసుదేవ మూర్తి, దర్శకత్వం: రామ్ నారాయణ్.

## 'పరదా' టీజర్



గతేడాది టిల్లు స్క్వేర్ తో బ్లాక్ బస్టర్ అందుకుంది అందాల భామ అనుపమ పరమేశ్వరన్ ఇప్పుడు ఆమె లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'పరదా' . ఈ సినిమాకు లాక్‌డౌన్‌లో సినిమా బండి అంటూ వచ్చి హిట్ అందుకున్న ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకాడ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్.టీజర్ చూస్తుంటే.. సంప్రదాయపు కట్టుబాట్లు మహిళలను ఎలా అణచివేస్తున్నాయి. ఎలా ఎదగకుండా అణగదొక్కుతున్నాయి.. వాటిని దాటి మహిళలు ఎలా ఎదుగుతున్నారు అనే కాన్సెప్ట్ తో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మలయాళ నటి దర్శన.. సంగీత ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ టీజర్‌ను మీరు చూసేయండి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.